ప్రజాశక్తి

ఆదివారం 16 జులై 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా






సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి బాలసౌరి, చిత్రంలో ఎంపి కేశినేని, ఎంఎల్ఏ వంశీ

కొత్త టెర్మినల్‌ను త్వరగా పూర్తి చేయండి

విమానాశ్రయం అభివృద్ధిపై ఎంపిలు బాలశౌరి, కేశినేని

ప్రజాశక్తి - గన్నవరం : నత్తనడకన సాగుతున్న విజయవాడ (గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త టెర్మినల్ అభివద్ధి పనులను వచ్చే జూన్ నాటికి పూర్తి చేయాలని మచిలీపట్నం ఎంపి, విమానాశ్రయ అభివద్ధి కమిటీ చైర్మన్ వల్లభనేని బాలసౌరి, విజయవాడ ఎంపి కేశినేని నాని కోరారు. విమానాశ్రయంలో శనివారం అభివద్ధి కమిటీ సమావేశం జరిగింది. న్యూ టెర్మినల్ భవన సముదాయం పనులు రెండేళ్లుగా సాగడం పట్ల ఎంపిలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రధానంగా విమానాశ్రయంలో సర్వీసుల పెంపు, ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ పనుల్లో పురోగతి, ఆవరణలో కరెన్సీ మార్పిడి, ఫ్రీ డ్యూటీ దుకాణాల ఏర్పాటు, గ్రీనరీ, భద్రత పెంపునకు కషి తదితర సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించారు. విమానాశ్రయ విస్తరణకు భూములిచ్చిన రైతులు, ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు రావాల్సిన నష్టపరిహారం తదితర అంశాలనూ సమీక్షించారు. ఎంపి బాలశౌరి మాట్లాడుతూ అధికారులు సమర్థవంతంగా పనిచేసి పనులు త్వరగా పూర్తి చేయించాలన్నారు. విశాఖపట్నానికి మరో విమానం ఏర్పాటు చేయాలని, వారణాసి, ఢిల్లీలకు మరికొన్ని సర్వీసులు వేయాలని అన్నారు. శ్రీలంకకు నేరుగా విమానం నడిపే విషయమై కేంద్రంతో చర్చించనున్నట్లు చెప్పారు. విమానాశ్రయ అభివద్ధి కమిటీ కో చైర్మన్, ఎంపి కేశినేని మాట్లాడుతూ గన్నవరం విమానాశ్రయానికి గత టిడిపి ప్రభుత్వ హయాంలో విడుదలైన నిధులు తప్ప కొత్తగా అభివద్ధి పనులు, నిధులు మంజూరు కాలేదన్నారు. అప్పటి నుంచి ఒక్క అభివద్ధి పనికూడా ముందుకు (మిగతా 6లో)



ముంపునకు గురైన కరగ్రహారం లే అవుట్

ఇవి జగనన్న ఇళ్ల స్థలాలే..!!

- కోట్లు ఖర్చు చేసినా వానొస్తే మునకే
- అధ్వానంగా మచిలీపట్నం కరగ్రహారం లేఅవుట్
- ఇళ్ల నిర్మాణానికి భారీగా అప్పులు
- లబ్ధిదారుల్లో ఆందోళన

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

మీరు ఫొటోలో చూస్తున్నది చెరువనుకుంటున్నారా..! కాదు కాదు... జగనన్న ఇళ్ల లే అవుటే...!! ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇళ్ల స్థలాలు ఎలా ఉన్నాయో ఈ చిత్రాన్ని చూస్తే ఇట్టే అర్థమవుతుంది. కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. "జగనన్న కాలనీల్లో కోట్లు ఖర్చు చేస్తున్నాం, మౌలిక వసులు కల్పిస్తున్నాం, లే అవుట్లు నీట మునగకుండా మెరక తోలుతున్నాం, డ్రయిన్లు నిర్మిస్తున్నాం, విద్యుత్, తాగునీరు సౌకర్యాలు కల్పిస్తున్నాం..." ఇలా అధికార యంత్రాంగం చెబుతున్న మాటలకూ, ఆచరణకూ పొంతన ఉండడంలేదనే విషయాన్ని ఈ చిత్రం తేటతెల్లం చేస్తోంది. దీంతో ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాలను మెరక చేసుకోవడానికి సొంతంగా వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది. ప్రభుత్వ ఇచ్చే సాయం చాలక ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవడానికి అప్పులు చేయాల్సి వస్తోంది.

కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం కరగ్రహారంలో ప్రభుత్వం జగనన్న ఇళ్ల కాలనీల్లో భాగంగా అతిపెద్ద లే అవుట్‌ను ఏర్పాటు చేసింది. ఎకరానికి రూ.40 లక్షల ఖర్చు చేసి భూమిని సేకరించింది. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 15,990 మంది లబ్ధిదారులకు సెంటు చొప్పున 300 ఎకరాలు పంపిణీ చేసింది. అయితే ప్రభుత్వం పల్లపు ప్రాంతంలో లే అవుట్‌వేయడంతో గత ఏడాది చివరి వరకు ఒక్క లబ్ధిదారుడు కూడా ఇల్లు నిర్మించుకునేందుకు ముందుకు రాలేదు. దీంతో ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఆ లే అవుట్‌ను మెరక చేసింది. అయితే ఇంత ఖర్చు చేసినా ఇటీవల కురిసిన వర్షానికి ఆ లేఅవుట్ మునిగిపోయింది. ఇప్పుడది చెరువును తలపిస్తోంది. లే అవుట్లో ప్రభుత్వం నిర్మించిన రహదారులు కూడా (మిగతా 6లో)




ఆందోళన నిర్వహిస్తున్న కార్మికుల తరపున అధికారులతో మాట్లాడుతున్న బాబూరావు, ప్రభుత్వాస్పత్రి వద్ద రాత్రి సమయంలోనూ ధర్నా చేస్తున్న కార్మికులు

డ్రైనేజిలో దిగిన కార్మికుడు దుర్మరణం

- నష్టపరిహారం కోసం జిజిహెచ్ వద్ద కార్మికుల ధర్నా
- సిపిఎం, మున్సిపల్ వర్కర్స్, సిఐటియు నేతల మద్దతు

ప్రజాశక్తి - విజయవాడ, విజయవాడ అర్బన్ : విజయవాడ బాడవపేటలోని జక్రయ్య వీధిలో భూగర్భ డ్రైనేజీ మరమ్మతుల నిమిత్తం మ్యాన్‌హోల్‌లోకి దిగిన మున్సిపల్ డ్రైనేజీ కాంట్రాక్ట్ కార్మికుడు మేడా మాణిక్యాలరావు (40) దుర్మరణం పాలయ్యాడు. శనివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో డ్రైనేజీ మరమ్మతులు చేస్తున్న సమయంలో విషవాయువులు వెలువడడంతో ఊపిరాడక అక్కడికక్కడే ప్రాణాలువిడిచాడు. వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. కార్మికుడి మృతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు టి.ప్రవీణ్, జ్యోతిబసు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

ప్రభుత్వాస్పత్రి వద్ద మున్సిపల్ కార్మికుల నిరసన

విఎంసి కార్మికుడు మేడా మాణిక్యాలరావు కుటుంబానికి న్యాయం చేయాలని, రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఆందోళన నిర్వహించారు. ఆస్పత్రి వద్దే బైఠాయించి ధర్నా చేశారు. కార్మికుడి మతికి నగరపాలక సంస్థ బాధ్యత వహించాలని, సమగ్ర విచారణ జరిపి (మిగతా 6లో)

కార్మికుల ప్రాణాలతో విఎంసి చెలగాటం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతోంది. మున్సిపల్ నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పులను సైతం బేఖాతరు చేస్తూ మానవ రహితంగా చేయాల్సిన పనులను సైతం కార్మికులతో చేయిస్తూ వారి జీవితాలను బుగ్గిపాలు చేస్తోంది. బాధిత కుటుంబాలను వీధులపాలు చేస్తోంది. తాజాగా శనివారం మున్సిపల్ డ్రైనేజి కాంట్రాక్ట్ (మిగతా 6లో)



మాణిక్యాలరావు మృతదేహాన్ని పరిశీలిస్తున్న నేతలు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



ప్రజాశక్తి కంచికచర్ల : రాజకీయాలు, కుల, మతాలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. కంచికచర్ల సచివాలయం - 2లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్, పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన లబ్దిదారులకు సర్టిఫికెట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి సాంకేతిక కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందని వారికి అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి అధికారులే ఇళ్ళకు వచ్చి ఇచ్చే కార్యక్ర మమే జగనన్న సురక్ష కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పిపి బషీర్, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత, తహశీల్దార్ పి.శంకరరావు, ఎంపిడిఓ కె.బాల శంకరరావు, ఈఓపిఆర్డీ శ్రీనివాస్, కార్యదర్శి మీర్జావలి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

80 మందికి పైగా కంటి పరీక్షలు

ప్రజాశక్తి వత్సవాయి : మండలంలోని కన్నెవేడు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం కొమరగిరి ట్రస్ట్, చిన్న అవుటుపల్లి పిన్నమనేని సిద్దార్థ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మక్కపేట శ్రీ సాయి సెంచరీ హై స్కూల్ నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో ఈ వైద్య శిబిరం 80 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు చేయించుకోగా వారిలో 15 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం రిఫర్ చేయడం జరిగింది. వారిని పిన్నమనేని సిద్ధార్థ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక బస్‌లో పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, ప్రతినిధులు కొమరగిరి సవిత, శోభ రుక్మిణి బండారు, డాక్టర్స్ జాహ్నవి, పవన్, పిఆర్‌ఒ రాఘవ జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్.ఎం.అజ్మీర్ కొండ, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - వత్సవాయి ఎంఈఓ 1 పదవి బాధ్యతలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కషి చేస్తానని ఎంఈఓ 1 ఆదూరు వెంకటరత్నం అన్నారు. శనివారం మండల కేంద్రమైన వత్సవాయిలో మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఇఒ వన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల యందు ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం తన వంతు కషి చేస్తానని అన్నారు. ఉపాధ్యాయులు పిడివి ప్రసాద్, పులి భవనేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

ఆలయానికి వెండి తాపడం ఏర్పాటుకు విరాళం

ప్రజాశక్తి -పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ ఆలయంలో గల శ్రీ అంకమ్మ అమ్మవారి ఆలయ వెండి తాపడం నిర్మాణానికి గుంటూరు జిల్లా తెనాలి పట్టణానికి చెందిన సూర్యదేవర.బాలకష్ణ, స్వరూప రాణి దంపతులు వారి మనుమడు, మనవరాలు కార్తిక్, మీనాక్షి రూ.1,01,116 లు శనివారం ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు, ఆలయ ఏఈఓ తిరుమలేశ్వరరావుకు అందజేశారు. అనంతరం దాతలకు అమ్మవారి స్వామివారి శేష వస్త్రాలు, ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి అమ్మవారి, ప్రసాదాలు అందజేశారు.

విద్యార్థులు ఆందోళన

ప్రజాశక్తి - గంపలగూడెం: శనివారం టిఎన్ఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు వినోద్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ ఏడాది విద్యా సంవత్స రంలో అమ్మఒడి, వసతి దీవెన, విద్యా కానుక, తదితర పథ కాలు విద్యా ర్థులకు అందడం లేదని నిరసిస్తూ ర్యాలీ నిర్వహిం చారు. తోట



మూల నుండిగాంధీ సెంటర్ వరకు ఈ ర్యాలీ జరిగింది. ఇందులో పలు నినాదాలు చేస్తూ నిర్వహించారు. సీనియర్ నాయకులు చెరుకూరు రాజేశ్వరరావు, తిరువూరు టిడిపి ఇన్చార్జ్ సిహెచ్ దేవదత్, మండల పార్టీ ఇంచార్జ్ వీరారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎం ఆర్ కె, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అరకొర వసతులు





ప్రజాశక్తి - నందిగామ : ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లో వసతి సౌకర్యాలు అస్థవ్యస్తంగా ఉన్నాయి. చదువుల కోసం దూరం నుండి వచ్చిన విద్యార్థులకు సౌకర్యాలు కల్పించటంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమవుతుంది. ఏళ్ల క్రితం నిర్మించిన హాస్టల్స్‌లో విద్యార్థులు ఆశ్రయం పొందుతున్నారు. సంక్షేమ హాస్టల్స్‌లో సౌకర్యాల కొరత వల్ల ప్రతి యేటా విద్యార్థుల ప్రవేశాలు తగ్గిపోతున్నాయి. నిధులు కొరతతో పనులు చేయటానికి కాంట్రాక్టర్లు ముందుకు రావటం లేదు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 14 ఎస్‌సి సంక్షేమ హాస్టల్స్, 8 బిసి సంక్షేమ హాస్టల్స్, నాలుగు బిసి వసతి కాలేజిలు, 2 ఎస్‌సి వసతి కాలేజిలు ఉన్నాయి. బిసి హాస్టల్స్‌లో 400 మంది విద్యార్థులు, ఎస్‌సి హాస్టల్స్‌లో 270 మంది విద్యార్థులు చదువుతున్నారు. నందిగామ బిసి బాలుర, బాలికల వసతి గృహాలు, జొన్నలగడ్డ బిసి బాలుర గృహాలు అధ్వాన్నంగా ఉన్నాయి. నందిగామ బిసి బాలికల వసతి గృహం కురుస్తున్నది. మరుగుదొడ్లు సక్రమంగా లేవు. నందిగామ ఎస్‌సి నెహ్రూనగర్ హాస్టల్స్‌లో కొన్ని బాత్‌రూమ్స్‌కు తలుపులు విరిగిపోయాయి. మరమ్మత్తులు చేయించటానికి నిధులు లేవు. ఎస్‌సి బాలుర వసతి గృహంలోని మరుగుదొడ్ల తలుపులు విరిగిపోయాయి. గదులలో విద్యుద్దీకరణ సక్రమంగా లేదు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం అందటం లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను ప్రభుత్వం ఇవ్వక పోవటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అశోక్‌నగర్‌లోని ఎస్‌సి, బిసి బాలుర హాస్టల్స్‌లో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం సక్రమంగా లేదు. నాలుగైదు రోజులకు ఒకసారి మంచినీరు వస్తుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వాటరు ట్యాంకులు సక్రమంగా కడగటం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నందిగామ నెహ్రూనగర్ హాస్టల్స్‌లో విద్యార్థులకు సరిపడా గదులు లేవు. అదనపు గదులు నిర్మించాలని కోరుతున్నారు. నాడు-నేడు క్రింద హాస్టల్స్‌కు నిర్మాణాలకు నిధులు కేటాయించాలని కోరుతున్నారు.

సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగు పర్చాలి
గోపి నాయక్ ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి

నందిగామ, జగ్గయ్యపేట సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులకు సౌకర్యాలు పెంచాలి. పౌష్టికాహారం నాణ్యత పెంచి మెనుఛార్జీలు పెంచాలి. మెను సక్రమంగా అమలు చేయాలి. సంక్షేమ హాస్టల్స్‌లో విద్యార్థులకు తాగునీరు నిరంతరం అందేలా చూడాలి. బాత్ రూమ్స్ డోర్లు పగిలిపోయినా బాగు చేయించటం లేదు. మరుగుదోడ్లు సక్రమంగా ఉండటం లేదు.

ట్రిపుల్ ఐటికి నలుగురు విద్యార్థులు



M. Kusuma Priya | A. Raja Rajeswari | Y. Bhavya Sai | L. J Dharma Nayak

ప్రజాశక్తి - మైలవరం : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ ఉపాధ్యాయుడు బి.వి.కె.రామారావు ఆధ్వర్యంలో నడపబడుతున్న వివేకానంద ఇంగ్లీషు మీడియం పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటిలో 2023-24 సంవత్సరంనకు ప్రవేశానికి అర్హత సాధించారు. పాఠాశాలలో 10వ తరగతి చదివిన ఎం.కుసుమప్రియ, ఏ.రాజరాజేశ్వరి, వై.భవ్యసాయిలు ఒంగోలు, ఎల్.జి. ధర్మానాయక్ శ్రీకాకుళంలోని త్రిపుల్ ఐటిలో అర్హత సాధించారు. వారిలో ఎం.కుసుమప్రియ 10వ తరగతిలో 593 మార్కులు సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలచిన సంగతి తెలిసిందే. త్రిపుల్ ఐటీకి అర్హత సాధించిన విద్యార్థులను బండి వెంకట రామారావు, ప్రిన్సిపాల్ ఎం.వి.శ్రీనివాసరావు, కరెస్పాండెంట్ పాములపాటి రాజారెడ్డి, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు అభినందించారు.

పత్తి సాగులో జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: వర్షాభావ పరిస్థితులలో పత్తిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గరికపాడు డాక్టర్ కె.ఎల్.రావు కషి విజ్ఞాన కేంద్రం వాతావరణ విభాగం శాస్త్రవేత్త ఎం. రాజనర్సింహ మరియు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. కష్ణంరాజు ఎన్టీఆర్ జిల్లా రైతాంగానికి ప్రస్తుత బెట్ట పరిస్థితులకు ప్రత్తిలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను ఈక్రింది విధంగా తెలియజేస్తున్నారు. బిందు సేద్య పద్ధతిలో లేదా రెయిన్ గన్ పద్ధతిలో లేదా స్ప్రింక్లర్ సహాయంతో నీటి తడి నేలకు అందించడం. బెటపరిస్థితిలో రసాయన ఎరువులు పంటకువేసుకోకూడదు. పంట లేత వయసులో 1 శాతం యూరియా మరియు 1 శాతం మల్టీకే ద్రావణం లీటర్ నీటికీ కలిపి పైపాటుగా పంటపై పిచికారి చేసుకోవాలి. నేలలో తేమలేని సమయంలో కలుపు మందులు పిచికారి చేయకూడదు. గుంటకతో లేదా గొర్రుతో అంతర కషి చేసి కలుపు నివారణ చేసుకోవాలి. బెట్ట పరిస్థితుల్లో రసం పీల్చే పురుగులైన తామర పురుగు, తెల్ల దోమ ఆశించే అవకాశం ఉంది కనుక ముందు జాగ్రత్తతో మోనోక్రోటో ఫోస్ 1.6 మి.లీ మరియు ఎసిఫేట్ 1.5 గ్రాములు ఒక లీటర్ నీటికి కలుపుకొని పైపాటుగా పిచికారి చేసుకోవాలని తెలిపారు.

ఉచితంగా పుస్తకాలు ఇవ్వాలని ధర్నా



ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని, అమ్మఒడిని విద్యార్థులందరికి ఇవ్వాలని, కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టాలని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్నం భోజనం పథకం కూడా నిర్వహించాలనీ, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్రంలో 439 ప్రభుత్వ, 131 ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులలో నూటికి 70% శాతం మంది ఎస్.సి, ఎస్టీ, బి.సి, మైనార్టీ విద్యార్థులేనని, ఈ కాలేజీల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, ల్యాబ్, లైబ్రరీ, తరగతి గదుల కొరత, లెక్చరర్ల లేమి వంటి సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు రాజు, మండల నాయకులు వెంకట్, భరత్, అజయ్, ప్రత్యూష పాల్గొన్నారు.

రెండో రోజూ రైల్వే స్వీపింగ్ కార్మికుల ఆందోళన



ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ రైల్వే స్టేషన్లో స్వీపింగ్ వర్క్ చేస్తున్న వాటర్ సెక్షన్‌లో పనిచేస్తున్న కార్మికులు రెండో రోజు శనివారం కూడా రైల్వే కార్మికుల ఆందోళనకు దిగారు. కార్మికులను కొత్తగా కాంట్రాక్ట్ తీసుకున్న రక్షక్ సంస్థ గత 12 సంవత్సరాలుగా పనులు చేస్తున్న కార్మికులను పనుల నుండి నిలిపివేయడం అన్యాయమని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కష్టకాలంలో పనులు చేసిన కార్మికులకు దక్షిణ మధ్య రైల్వే ఇచ్చే గౌరవం ఇదేనా అని అన్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న వేతనాలు కోత కోసి, నెలకి రూ, 3600 కార్మికుల వద్ద నుండి తగ్గించే చర్యలు అన్యాయమని అన్నారు. రైల్వే డిఆర్ఎం మరియు ఉన్నత అధికారులు పాత కార్మికులందరినీ పనులు తీసుకునేలా తగు చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమం లో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటేశ్వరరావు, రైల్వే కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఇవీ నారాయణ, 50వ డివిజన్ కార్పొరేటర్, సిఐటియు నగర ఉపాధ్యక్షులు బోయి సత్యబాబు, సిఐటియు నగర నాయకులు కే సూరిబాబు పాల్గొన్నారు.

26 నుండి ఐద్వా ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గంలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో ఐద్వా పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ నుంచి టైలరింగ్‌లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఐద్వా పశ్చిమ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు కుండనాల శేషమణి, గాదె ఆదిలక్ష్మి, వి.స్వప్న శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జులై 26 నుంచి అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మహిళలకి కుట్టు శిక్షణ తరగతులు ఈనెల 26 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. మహిళా అభ్యున్నతికి ఐద్వా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం పనిచేయడమే కాకుండా వారిని ఆర్థికంగా అభివద్ధి చేయడానికి టైలరింగ్ శిక్షణ ఇస్తున్నామన్నారు. టైలరింగ్ శిక్షణ కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎదురు వీధి (నన్నే సాహెబ్ వీధి) లోని మోటూరి హనుమంతరావు శ్రామిక భవనంలో ప్రతిరోజు ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందన్నారు. మూడు నెలల పాటు అనుభవజ్ఞులైన టీచర్లతో ఈ శిక్షణ ఇస్తామని, ఆసక్తి కలవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ నెల 25వ తేదీలోగా 8712125525 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని పశ్చిమ సిటీ ఐద్వా నాయకులు కోరారు.



గాంధీ దేశం ట్రస్ట్ వ్యవస్థాపకులు గాంధీ నాగరాజన్ నివాళి

ప్రజాశక్తి - భవానీపురం : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కె.కామరాజ్ జీవితం ఆదర్శప్రాయమని గాంధీదేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ కొనియాడారు. శనివారం ఊర్మిళానగర్‌లోని గాంధీ ట్రస్ట్ కార్యాలయంలో కామరాజ్ 121 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ నాగరాజన్ మాట్లా డుతు ఒకవ్యక్తికి ఒకే పదవి అనే సూత్రాన్ని ఆయన ఆచరించి చూపారని, తాను కేంద్రమంత్రి పదవి నుంచి స్వచ్ఛందంగా వైదొల గారని అన్నారు. దేశానికి ఇరువురు ప్రధానులను అందించిన విషయంలో కామరాజ్ కింగ్ మేకర్‌గా వ్యవహరించారని అన్నారు. మొట్టమొదటి సారిగా మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థు లకు అందించిన ఘనత ఆయనదని అన్నారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో కామరాజ్ ఎంతో చక్కటి ఉపన్యాసం ఇచ్చారని, ఆయన విగ్రహా న్ని విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఏర్పాటు చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధీట్రస్ట్ మహిళా అధ్యక్షురాలు ఆర్.ఎన్. శివరంజని, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి.భారతి తదితరులు పాల్గొన్నారు.


ఓట్లపై బిఎల్‌ఒలు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి- నందిగామ : ఓట్లు చేర్పులు మార్పులపై అధికారులు, బి ఎల్ ఓలు నిష్పక్షపాతముగా వ్యవహరించాలని పలు రాజకీయ పార్టీల నాయకులు కోరారు. ఓట్లు చేర్పులు మార్పులపై నందిగామ ఆర్డిఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలు నాయకులతో ఆర్డిఓ రవీంద్ర రావు శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఓట్లు చేర్పులు మార్పులపై అభ్యంతరము లు ఉంటే తెలియ చేయాలని ఆర్డిఓ రవీంద్ర రావు కోరారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఓట్లు సర్వే పై బూత్ లెవల్ ఆఫీసర్లు లిస్ట్ ఇవ్వాలని కోరారు.


18న ఆశా వర్కర్ల ధర్నా

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చల్లపల్లి పడమట వైపు సబ్ సెంటర్లో మెడికల్ ఆఫీసర్ విజయ్ కు ఆశా వర్కర్లు వినతి పత్రం శనివారం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీంల్లా మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఆశ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు ఈనెల 18వ తేదీన మచిలీపట్నం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆశా కార్మికులకు పిలుపునిచ్చారు. ఆశా వర్కర్స్ తో సంబంధం లేని పనులు చేయించరాదని, నాణ్యమైన సెల్ ఫోన్ సిమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ వర్క్ శిక్ష ఇవ్వాలని, ప్రభుత్వ సెలవులు, మెడికల్ సెలవులు ఇవ్వాలని కోరారు. ఆశా కార్మికులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి పది లక్షల బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్మికులపై అధికారులు బెదిరింపులు, బెదిరింపులు ఆపాలని అన్నారు. సచివాలయాల కేంద్రాలలో కార్మికులను ఉదయం నుండి సాయంత్రం వరకు కూర్చోపెట్ట రాదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు నెరుసు రమ్యశ్రీ , చిగురుపల్లి రత్నకుమారి, వేముల లలిత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఈ నెల 18న డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయం వద్ద జరిగే ధర్నా విజయవంతం చేయాలని సీఐటియు రూరల్ కార్యదర్శి సి హెచ్ జయ రావు పిలుపునిచ్చారు. శనివారం మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పిహెచ్‌సీ వద్ద ఆశాలతో ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు తో సంబంధంలేని పనులు చేయించరాదని, నాణ్యమైన సెల్ ఫోన్ ఫోర్ జి సిమ్ ఇవ్వాలని, ఆన్లైన్ వర్క్ కు సంబంధించిన శిక్షణ ఇవ్వాలని అన్నారు. అలాగే ప్రభుత్వ సెలవులు, మెడికల్ లీవ్ ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరుతూ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తాళ్లపాలెం పి హెచ్ సీ మెడికల్ ఆఫీసర్ సుమప్రియకు ధర్నా లో పాల్గొంటామని తెలియజేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో తాళ్లపాలెం సెంటర్ ఆశా వర్కర్ల అధ్యక్షురాలు డి.కపాజయ, ఎ.రామలక్ష్మి , సుజాత తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లిలో...



మచిలీపట్నంరూరల్‌లో...



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

అక్రమంగా గంజాయి కేసు పెట్టడం దారుణం

ప్రజాశక్తి-గుడివాడ : జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులను ఏ విధంగా హింసిస్తున్నారో ప్రతి దళితుడికి తెలిసిన విషయమే, కానీ పార్టీ కోసం ఎన్నో త్యాగలు చేసిన మున్సిపల్ మాజీ ప్రతిపక్షనేత రవికాంత్‌పై అధికారపార్టీ నేతలు ఆక్రమంగా గంజాయి కేసు పెట్టాడం దారుణమని దళిత సంఘల నాయకులు అన్నారు. రవికాంత్‌పై కేసు పెట్టడాన్ని నిరసిసూ్త శనివారం స్థానిక కోతిబోమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ తగాదాల వ్యవహారంలో కేసు నమోదు చేయాల్సి ఉండగా, దళితుడైన రవికాంత్‌పై గంజాయి విక్రయ కేసు నమోదు చేయడం దారుణమన్నారు. రవికాంత్ అక్రమ అరెస్టు వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా మన్నారు. దళిత సంఘాల నాయకులు కొడాలి రామరాజు, వాసే మురళీ, వేల్పుల నాగబాబు, కొదమల గంగాధర్, తంగిరాల మోహనదాసు, ఇంటూరి గజేంద్ర, జేమ్స్, రవికాంత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కెవిపిఎస్ మచిలీపట్నం నగర నూతన కమిటి ఎన్నిక శనివారం స్థానిక జ్యోతిరావు పూలే విజ్ఞాన కేంద్రంలో జరిగింది. అధ్యక్షులుగా మిరియాల ఆనంద్ బెనర్జీ, కార్యదర్శి పేటేటి రాజు, సహాయ కార్యదర్శులుగా భాను సాలా నాగరాజు, గోపి ,ఉపాధ్యక్షులుగా బుర్రె రాజు, పురుషోత్తం, బాబురావు, చిట్టిబాబు, కమిటీ సభ్యులు బండి రమేష్, లక్ష్మయ్య, కే రమేష్ ,కే రమణ, నూనె ప్రకాష్‌లు ఏకగవంగా ఎన్నిక య్యారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ మరియు ఉపాధ్యక్షులు కొడాలి శర్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు అవమానాలు కొనసాగుతూనే ఉన్నాయని ,భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని కులాలుగా మతాలుగా విభజించి ప్రధానమైన సమస్యలను పక్కనపెట్టి ప్రజల మధ్యన చీలిక తీసుకువస్తుందని దీనికి వ్యతిరేకంగా కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మన రాష్ట్రంలో కూడా దళితులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు మార్పును ఖండిస్తూ వెంటనే పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల నిధులు వెంటనే విడుదల చేయాలని, సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టకుండా దళిత కాలనీ అభివద్ధి కి ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో సిఐటియు నాయకులు బూరా సుబ్రహ్మణ్యం, సి హెచ్ జయ రావు, ఎల్ఐసి యూనియన్ నాయకులు టి చంద్రపాల్ ,పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు యునస్, సంఘ అభివద్ధికి మచిలీపట్నంలో కెవిపిఎస్ అభివద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.



న్యాయవాది శ్రీనివాసరావుపై దాడి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ కోర్టుకు చెందిన ప్రముఖ న్యాయవాది గొరిపర్తి శ్రీనివాసరావుపై చల్లపల్లి మండలం సాలిపేటకు చెందిన చిన్నం అనిల్ అనే యువకుడు శుక్రవారం సాయంత్రం పులిగడ్డ వంతెన వద్ద దారి కాచి దాడి చేశాడు. ఈ మేరకు శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ పార్థసారథి తెలిపారు. పోలీసులు అందజేసిన వివరాల మేరకు న్యాయవాది శ్రీనివాసరావు... అనిల్ కుమార్ కు చెందిన భార్యాభర్తల వివాదానికి సంబంధించిన డైవర్స్ కేసును చూస్తున్నారు. ఈ సందర్భంగా సమస్యను పరిష్కరిం చటం లేదని ఆవేశానికి గురైన అనిల్ కుమార్... శ్రీనివాసరావు అవనిగడ్డలో కోర్టుకు హాజరై తిరిగి వెళుతుండగా పులిగడ్డ వంతెనపై వెనకగా వచ్చి దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని పోలీసులు తెలిపారు. ఈ దాడిలో శ్రీనివాసరావు తలకు తీవ్ర గాయం కాగా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చెప్పారు. కాగా న్యాయవాది శ్రీనివాసరావు దాడిపట్ల బారోసియేషన్ తీవ్రంగా స్పందించి న్యాయవాదిపై దాడి చేసిన దోష ని కఠినంగా శిక్షించాలని, దాడికి నిరసనగా సోమవారం కోర్టులు బాయ్ కట్ చేయనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కనక రఘురాం ప్రసాద్ తెలిపారు



శ్రీనివాసరావును పరామర్శించిన సిపిఎం నాయకులు

దాడికి గురై అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న న్యాయవాది గొరిపర్తి శ్రీనివాసరావును చల్లపల్లి మండల సిపిఎం నాయకులు శనివారం వైద్యశాలకు వచ్చి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ దాడి చేసిన వ్యక్తిపై తగు చర్య తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చల్లపల్లి మండల పార్టీ కార్య దర్శి యద్దనపూడి మధు, జిల్లా కౌలు రైతుల సంఘం నాయకులు వాకా రామచంద్రరావు, పార్టీ సీనియర్ నాయకులు వెనిగళ్ళ వసంతరావు, నంద్యాల ప్రభు, మహమ్మద్ కరిముల్లా, కలపాల దావీదు పాల్గొన్నారు

17న విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : మొవ్వ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గొరిపర్తి శ్రీనివాసరావు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొడాలి మురళి శనివారం ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ దాడి సంఘటన తీవ్రంగా ఖండిస్తూ ఈ నెల 17వ మొవ్వ బార్ అసోసియేషన్ సభ్యులు మొవ్వ కోర్టులో విధులను బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. **ప్రజాశక్తి - మొవ్వ :** మొవ్వ బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి గొరిపర్తి శ్రీనివాసరావుపై దాడిని నిరసిస్తూ బార్ అసోషియేషన్ న్యాయవాదులు ఈ నెల 17న మొవ్వ కోర్టులో విధులు బహిష్కరించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి మురళి ప్రకటించారు. పులిగడ్డ సర్కిల్ వద్ద న్యాయవాది ,అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొరిపర్తి శ్రీనివాసరావు పై దుండగుల దాడిని మొవ్వ బార్ అసోషియేషన్ ఏకకంఠంతో తీవ్రంగా ఖండించినట్లు చెప్పారు. ఇటువంటి దుశ్చర్యలు పునరావతం కాకుండా ప్రభుత్వం స్పందించి న్యాయవాదులకు రక్షణచట్టం తీసుకురావాలన్నారు. గొరిపర్తి శ్రీనివాసరావుపై దాడికి పాల్పడిన ముద్దాయిలకు మొవ్వ బార్ అసోషియేషన్ సభ్యులు ఏ విధమైన న్యాయ సహాయం అందించ కూడదని తీర్మానించినట్లు పేర్కొన్నారు.

నూతన చైర్‌పర్సన్‌కు అభినందనలు

ప్రజాశక్తి-పెడన : పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కటకం నాగకుమారిప్రసాద్‌ని పెడన దేవాంగ యూత్ సభ్యులు శనివారం మున్సిపల్ ఆఫీస్ ఛాంబర్ లో కలసి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా దేవాంగ యూత్ ఆధ్వర్యంలో చేస్తున్న స్వచ్ఛ రుద్రభూమి -సేవ్ రుద్రభూమి కార్యక్రమం గురించి వివరించారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమానికి పట్టణ పురపాలక సంఘం నుండి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాంగ యూత్ సభ్యులు ఊటుకూరి సుధీర్ ,పుచ్చల సుబ్రహ్మణ్యం, వుట్ల హరి, పథ్వి వినోద్, బట్టదుర్గా శంకర్, పింజల ఆనంద్ పాల్గొన్నారు.

చెత్త తయారీ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామ పంచాయతీలు స్వయం సమద్ధి సాధించేందుకు చంద్రబాబు ప్రోత్సహించిన సంపద తయారీ కేంద్రాలను వైసీపీ ప్రభుత్వం విస్మరించి నిర్వీర్యం చేసిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. టీడీపీ రాష్ట్ర నాయకులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య), బుద్ధప్రసాద్ చల్లపల్లిలోని ఘన వ్యర్థాల నుంచి చెత్త తయారీ కేంద్రాన్ని సందర్శించారు. సుందరమైన డంపింగ్ యార్డ్ ప్రాంగణంలో చెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారు చేస్తున్న విధానాన్ని సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి వివరించారు. టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు స్వచ్ఛ భారత్ కార్యక్రమం రాష్ట్రంలో ప్రోత్సహించి విస్తతంగా సంపద కేంద్రాలు నిర్మిస్తే వైసీపీ ప్రభుత్వం వాటిని విస్మరించిందన్నారు. చల్లపల్లిలో ప్రభుత్వ గ్రాంటుకు తోడు డాక్టర్ డీఆర్కే ప్రసాద్ - పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో విరాళాలు నిర్మించిన ఈ డంపింగ్ యార్డ్ ప్రస్తుత గ్రామ సర్పంచ్ కష్ణకుమారి అద్భుతంగా నిర్వహిస్తూ పంచాయతీకి ఆదాయం పొందుతున్నారు అన్నారు. చంద్రబాబు ఆలోచనలు అమలు చేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయి అనే దానికి ఈ డంపింగ్ యార్డ్ ప్రత్యక్ష ఉదాహరణ అని బుద్ధప్రసాద్ అన్నారు.

దేవినేని ఉమా వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : గన్నవరం శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ పై మాజీ మంత్రి దేవినేని ఉమా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామ వైఎస్సార్ సిపి పార్టీనాయకులు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగన్న గూడెం కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు కసుకుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఎంతో మంది పేద ప్రజలకు విద్యార్థులకు కోట్లాది రూపాయలు సొంత నిధులు వెచ్చించి ఎన్నో సేవా, అభివద్ధి కార్యక్రమాలు చేస్తున్న గొప్ప వ్యక్తి వల్లభనేని వంశీ మోహన్ కొనియాడారు. ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన ఉమా.. నందిగామ , మైలవరంలో నియోజక వర్గంలో ఒక్కరికైనా పావలాబిల్ల సాయం చేసిన చరిత్ర ఉందా అని ప్రశ్నించారు. జలవనరుల శాఖ మంత్రి గా పనిచేసినప్పుడు కమీషన్ల కోసం పోలవరం మట్టి అమ్ముకున్నారన్నారు. మంత్రి ఉన్నప్పుడు నీరు చెట్టు పథకం కోట్లాది రూపాయలు దోచేసింది మీరుకాదా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్సిపి పార్టీ ప్రెసిడెంట్ తలారి ఈశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ జొన్నలగడ్డ జ్యోతి బాబు, పుసులూరు శివాజీ, మెడ బలిమి చిరంజీవి, తలారి ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా 'వరల్డ్ ప్లాంటేషన్ డే'

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి కామారెడ్డి టాలెంట్ హైస్కూల్‌లో శనివారం వరల్డ్ ప్లాంటేషన్ డే నిర్వహించారు. ప్రీ ప్రైమరీ తరగతుల సూపర్వైజర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది రెండో తరగతి చదువుతున్న చిన్నారులు వివిధ రకాలైన మొక్కలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ విద్యార్థులకు మొక్కలు పెంపకం వలన కలుగు లాభాలను వివరిస్తూ ప్రతి ఒక్కరు ఒక్క మొక్క చొప్పున పెంచాలని వివరించారు.



ప్లేస్‌మెంట్ సెలక్షన్‌లో 'అమ్రిత సాయి'

విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపం గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బెంగళూరుకు చెందిన విఐబియస్ ఇన్ఫోసోల్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో ఉద్యో గాలు సాధించారని కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ కె.రావెమ్మోహనరావు



తెలిపారు. కంపెనీ హెచ్ఆర్.ప్రతినిధులు కళాశాలలో చదివిన బీటెక్, ఎమ్‌సిఎ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు శనివారం రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్, హెచ్.ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఏడుగురు విద్యార్థులను కంపెనీ తరుపున సైబర్ సెక్యూరిటీ ట్రైనీ ఇంజనీర్స్‌గా ఎంపిక చేసి 12 లక్షల వార్షిక వేతనం నిర్ణయించి వారికి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ కరెస్పాండంట్ కె.రామ్మోహన రావు మాట్లాడుతూ విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండే ఎల్ఎంఎస్, ఆన్లైన్ ప్రోగ్రామింగ్ లాబ్స్ ద్వారా కెరీర్ ఓరియెంటేషన్ ప్రోగ్రాం చేస్తున్నామని, అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో ఇండస్ట్రీ కొలాబరేషన్‌తో కళాశాలలో ఏర్పాటు చేసిన ఎథికల్, హ్యాకింగ్, ల్యాబ్, సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, బ్లాక్ చైన్ అండ్ క్రిప్టో ల్యాబ్ వంటి అడ్వాన్స్ లాబ్స్ ద్వారా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులకు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం విధానంలో అకడమిక్ ప్రోగ్రాం చేస్తున్నామని, అంతే కాకుండా అమ్రిత సాయి విద్యార్థులు బి.టెక్ నాలుగేళ్ళ వ్యవధిలో మైనర్ డిగ్రీ కూడా పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ అవకాశాలకు ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ కరెస్పాండంట్ కె.రామ్మోహనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి, ప్లేస్మెంట్ కోర్డినేటర్ బి.రామారావు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

పాతశివాలయంలో అవినీతిని బహిర్గతం చేయాలి

జనసేన నగర అధ్యక్షులు పోతిన డిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే పాత శివాలయంలో జరిగిన అవినీతి అంశాలను బహిర్గతం చేయాలని జనసేన నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. శనివారం మహేష్ స్థానిక డివిజన్ అధ్యక్షులు సిగినం శెట్టి రాము గుప్తా, జనసేన పార్టీ నాయకులతో



కలిసి పాత శివాలయం సందర్శించి స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం విఘ్నేశ్వర, రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో గత పాలక మండలి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అవినీతి అక్రమాలపై ప్రస్తుత ఈవోతో మాట్లాడారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ విలేకరులతో మాట్లాడుతూ గత ఈవో హేమలతా దేవి అవినీతి అక్రమాలపై దేవాదాయ శాఖ అధికారులు ఏసి, డిసి,ఆర్ జెసి అధికారులు విచారణ చేసిన అంశాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిగినంశెట్టి. రాము గుప్తా, కొరగంజి వెంకటరమణ, పొట్నూరి శ్రీనివాసరావు, ఏలూరి సాయి శరత్, నాంచారయ్య, అడ్డగిరి పుల్లారావు, శనివారపు శివ, పులిచేరి రమేష్, చలమలశెట్టి శ్రీనివాసరావు, పోలిశెట్టి శివ, పైలా పవన్, దాసిన జగదీష్, అగ్రహారపు రాజు, బావిశెట్టి శ్రీను సోమి మహేష్ ,జయ కష్ణ (గాంధీ), తదితరులు పాల్గొన్నారు.

బడ్డీ కొట్టు తొలగించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణ పాత మున్సిపాలిటీ ప్రహరీ గోడ పగలగొట్టి అక్రమంగా ఏర్పాటు చేసిన బడ్డీ కొట్టు తొలగించాలని తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు శనివారం డిమాండ్ చేశారు. తొలగించాలని మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. గతంలో ఇదే విషయంపై ఫిర్యాదు చేసిన మరల అదే స్థలంలో బడ్డీ కొట్టు ఏర్పాటు చేస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఇంతవరకు ఎందుకు తొలగించలేదని, మున్సిపల్ ఆస్తులు ఈ విధంగా అక్రమంగా అడ్డగోలుగా ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన వారిని వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయించి బడ్డీని తొలగించుటకు ఆదేశాలు జారీ చేయాలని కమిషనర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వర రావు, నకరికంటి వెంకటి, గొట్టే.నాగరాజు, ఇర్రి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అత్యాధునిక చికిత్స

ప్రముఖ ఇంటెన్సివ్ కేర్ స్పెషలిస్టు డాక్టర్ వై.రమేష్‌బాబు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఆసుపత్రిలో ప్రత్యేకమైన ప్రాణ రక్షణ విభాగాన్ని ఇంటెన్సివ్ కేర్ యూనిట్ అంటారని దీనినే ఐసియుగా పిలుస్తారని ఇది చాలా ప్రత్యేకమైనదని ప్రముఖ ఇంటెన్సివ్ కేర్ స్పెషలిస్టు డాక్టర్ వై. రమేష్‌బాబు అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌నందు 'ఐసీయూలో వైద్య సేవలు' అనే అంశంపై శనివారం ఆరోగ్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎంతో అత్యాధునిక పరికరాలతో చక్కని శిక్షణ పొందిన డాక్టర్లు, నర్సులతో రూపుదిద్దుకుని ఐసియు ఉంటుందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవాళ్లు ప్రమాదకరమైన గాయాలైనవాళ్లు, ఇతరత్రా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవాళ్లని ఐ.సి.యు.లో ఉంచి చికిత్స చేయడం ఉంటుందన్నారు. ఐ.సి.యు సిబ్బంది అత్యవసర సేవలకు సంబంధించి చక్కని శిక్షణ కలిగి ఉండి, అంకితభావంతో నిరంతరం రోగిని అంటిపెట్టుకుని ఉండి వారిని మామూలు స్థితికి తీసుకురావడానికి అకుంఠిత దీక్షతో కృషి చేస్తారన్నారు. వారి కృషికి అత్యాధునిక వైద్య పరికరాలు ఉపయోగించడం ఉంటుందన్నారు. అత్యవసర సేవలు అందించేందుకు ఐ.సి.యు ఆసుపత్రి స్పెషాలిటీ బట్టి వేరు వేరుగా ఉంటుందన్నారు. సర్జికల్, మెడికల్, పీడియాట్రిక్, కార్డియాక్, న్యూరో, రీనల్, రెస్పిరేటరీ వంటి వాటికి వేరు వేరుగా ఐసియులు ఉంటాయ న్నారు. అలాగే ఒళ్లు



కాలినవాళ్లకి, గాయాలుపాలైనవాళ్లకి, నవజాత శిశువులకు, కాన్పు కేసుల్లో కాంప్లికేషన్లు వచ్చినవాళ్లకి వేరు వేరుగా ఐసియులు ఉంటాయని తెలిపారు. వాటిల్లో వారి వారి అవసరాల రీత్యా వేరు వేరు అత్యాధునిక వైద్య పరికరాలు, వైద్య సేవలు ఉంటాయన్నారు. వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది అనుక్షణం రోగిలో కలిగే మార్పులు గమనిస్తూ, క్షణాల్లో వాటిని తగిన చికిత్స చేయడం ఉంటుందన్నారను. వైద్యశాస్త్రం భాగా అభివృద్ధి చెందడంతో మెడికల్ టెక్నాలజీ కూడా బాగా అభివృద్ధి చెందిందని, దానితో ఐసియులు కూడా అత్యాధునికంగా రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. ఎన్నో ప్రాణాంతకమైన పరిస్థితులు అతి సులువుగా అధిగమించడం ఉంటుందని అన్నారు. ఐసియు వైద్యులకి, నర్సింగ్ సిబ్బందికి వీటి విషయాల్లో ప్రత్యేకమైన నైపుణ్యాలను పెంపొందించడం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మారు అధ్యక్షత వహించగా పలువురు స్థానికులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

కూరగాయల ధరలు, విద్యుత్ చార్జీలు తగ్గించాలి

సిపిఎం నాయకులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : విపరీతంగా పెరిగిన నిత్యవసర సరుకులు, కూరగాయల రేట్లు, కరెంటు చార్జీలపై గగ్గోలు పెడుతున్న జనం సిపిఎం పార్టీ రాష్ట్ర వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు పర్యటన పెట్రోల్, డీజిల్ చార్జీలు, కరెంటు చార్జీలు, మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు విపరీతంగా పెరిగిపోయిన కూరగాయల రేట్లు బిజెపి వైసిపి ప్రభుత్వాలలో పేద మధ్యతరగతి బతకడం చాలా కష్టమైపోతుందిని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కూలి నాలి పని చేసుకుని ఉదయం నుండి సాయంత్రం దాకా పనిచేస్తే వచ్చేది 500 రూపాయలు వస్తున్నాయి వచ్చిన కూలితో కుటుంబాలు గడుపుకునే పరిస్థితిలో లేక సతమతమవుతున్న పేద బడుగు వర్గాలు ఈ ప్రభుత్వాలు వచ్చిన దగ్గర నుండి పనిచేసు ఉందామంటే పని లేదు తినడానికి తిండి లేక ఎలా బతకాల చావాలా అని స్థానికులు మొరపెట్టుకుంటున్నారు. ఈరోజు 63వ డివిజన్ వడ్డెర కాలనీలో ఇంటింటికి తిరిగి పర్యటించారు. ఈ నెలలో కూడా కరెంటు బిల్లులు స్థిర చార్జీలు కస్టమర్ చార్జీలు అంటూ చార్జీల పేర్లతో జనాలు దగ్గర నుండి డబ్బులు ముక్కు పిండి వసూలు చేస్తుంది ఈ ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ప్రభుత్వం నిత్యవసర



సరుకులను కూరగాయలు రేట్లు కరెంటు బిల్లులను సాధారణ రేట్లు కి తీసుకురాకపోతే అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాబురావు తో పాటు భూపతి రమణారావు, కే దుర్గారావు, సిహెచ్. శ్రీనివాస్, పి. సాంబిరెడ్డి, బి అమ్ములు, ఎన్.నాగేశ్వర రావు, టి ఎర్రన్న, బి రాంబాబు, ఎస్.కె మునఫ్, పాల్గొన్నారు.

18న హాకర్ల సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరంలోని చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి, జగనన్న తోడు పథకం ద్వారా లోను సదుపాయం కల్పించడంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 18న ధర్నా చౌక్‌లో నిర్వహించే ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున హాకర్స్ పాల్గొని విజయవంతం చేయాలని హాకర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపునిచ్చింది. స్థానిక బి.ఆర్.టి.ఎస్ రోడ్డులోని నండూరి ప్రసాదరావు భవన్‌లోని సి.ఐ.టియు ఆఫీసులో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో సి.ఐ.టి.యు సెంట్రల్ సిటీ అధ్యక్షుల కె. దుర్గారావు, హకర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. మురళి మాట్లాడారు. విజయవాడ నగరంలో 35 వేల మందికి పైగా గత నాలుగు దశాబ్దాల నుంచి చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. 95 శాతం మంది హాకర్స్‌కు గుర్తింపు కార్డులు లేవని అన్నారు. దీని వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందటం లేదని అన్నారు. ఈ సమావేశంలో హాకర్స్



యూనియన్ నగర అధ్యక్షులు బెవర వెంకటేశ్వరావు (భూలోకం), కోశాధికారి వై. కష్ణ, నగర నాయకులు ఎం.సీతారాములు, వై.సుబ్బారావు, బాల బొమ్మ లక్ష్మణ్, పి. సాంబిరెడ్డి, టి. ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు. ముందుగా డిమాండ్స్‌తో కూడిన ప్లెక్సీలను నాయకులు ప్రదర్శించారు.

గుండెపోటుతో విఆర్ఒ ప్రతాప్ మృతి

ప్రజాశక్తి - గంపలగూడెం మండల కేంద్రమైన గంపలగూడెం టౌన్ విఆర్వో మాతంగి ప్రతాప్ (27)గుండెపోటుతో మృతి చెందారు. శనివారం రాత్రి 10 గంటల సమయంలో తన స్వగ్రామైన పెనుగొలనులో గుండె నొప్పి వచ్చిందంటూ కుటుంబ సభ్యులకి తెలపడంతో హుటా హుటీనా గంపలగూడెం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రతాప్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.తిరిగి తన స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకెళ్లారు



ముతావల్లిల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - భవానీపురం

వక్ఫ్‌బోర్డులో రాజకీయ ప్రమేయం పెరగడం, కొందరు వ్యక్తులు అధికారులను తప్పుదారి పట్టించడం వల్ల రాష్ట్రంలోని ముతావల్లిలు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, తీవ్ర ఒత్తిడి గురవుతున్నారని ముతావల్లిల మేనేజింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కేఎం షకీల్ షఫీ చెప్పారు. తక్షణమే ముతావల్లిల సమస్యలను ప్రభుత్వం, వక్ఫ్‌బోర్డు పరిష్కరించాలని ఆయన కోరారు. శనివారం ముతావల్లిల మేనేజింగ్ కమిటీ రాష్ట్ర స్థాయి సమావేశం విజయవాడ భవానీ పురంలోని బెరంపార్క్‌లో నిర్వహిం చారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి సుమారు 80 మంది వరకు ముతావల్లిలు హాజరై తమ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిం చారు. ఈ సందర్భంగా కేఎం షకీల్ షఫీ మీడియాతో మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా వక్ఫ్‌బోర్డులో రాజకీయ ప్రమేయాన్ని నివారించడం లేదని, ముతావల్లిల సమస్యల ను పరిష్కరించడం లేదని చెప్పారు. ఈ సమావేశంలో తాజ్ బాబా (పెనుకొండ), హారున్ బాషా (నంద్యాల), ఉబ్బేదుల్లా (కదిరి),తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు తరలించాలని

సంతకాల సేకరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని ముక్త్యాల రోడ్డు, విలియంపేట సమీపంలో గల మున్సిపల్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలని కోరుతూ సిపిఐ శనివారం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విలియంపేట ప్రజలు, మహిళలు సంతకాలు పెట్టారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, యన్.టి.ఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని, డంపింగ్ యార్డ్‌లో చెత్తా చెదారాన్ని తగలబెట్టటంతో పొగ మబ్బు కమ్ముకొని వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని మున్సిపల్ తీరును ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు యన్.టి.ఆర్ జిల్లా సమితి సభ్యులు కెవి.భాస్కరరావు, జగ్గయ్యపేట సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నమ్మకం కలిగే విధంగా వైద్య సేవలు అందించాలని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ హన్‌రావు వైద్యులకు సూచించారు. నందిగామ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన అభివంద్ధి కమిటీ సమావేశంలో నంది గామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్ మోహన్‌రావు మాట్లాడుతూ నిరంతరం అందుబాటులో ఉంటూ వైద్యానికి వచ్చే రోగులను నిర్లక్ష్యం చేయకుండా చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, ప్రజాప్రతినిధులు, సూపరిం డెంట్ డాక్టర్ సత్యనారాయణ, అభివద్ధి కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి- నందిగామ : ఆదివారం 16వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు లైను మరమ్మత్తుల కారణంగా కరెంట్ సరఫరా నిలిపివేసినట్లు నందిగామ ఏఈ దిబ్బయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్ప స్వామి గుడి ఏరియా, చందాపురం రోడ్డు రామలింగేశ్వర నగర్, రైతు పేట డౌన్, కష్ణ బలిజీ నగర్, ముక్కపాటి కాలనీ, కెవిఆర్ కాలేజీ బ్యాక్ సైడ్, మోర్ సూపర్ మార్కెట్ ఏరియా, విజయవాడ రోడ్ ,చందాపురం గ్రామం , ఐతవరం గ్రామం పరిధి నందు విద్యుత్ ఉండదని తెలిపారు.

తక్కువ రేట్లకే బియ్యం, కందిపప్పు విక్రయాలు : జెసి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నిత్యావసరాల ధరలను సామాన్యులకు అందుబాటులో ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా మిల్లర్స్, టోకు వ్యాపారులను ఇందులో భాగస్వాములను చేస్తోందని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తెలిపారు. శనివారం ఆమె మచిలీపట్నం రైతు బజార్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో బియ్యం, కందిపప్పు ప్రత్యేక అమ్మకపు కౌంటర్ ను ప్రారంభించారు. సామాజిక బాధ్యతలో భాగంగా బియ్యం, కందిపప్పును మార్కెట్ ధర కంటే తక్కువకు మార్కెట్ ధరల కంటే 15 నుంచి 20 శాతం తక్కువ రేట్లకే బియ్యం, కందిపప్పును వినియోగదారులకు అందించనున్నారు. శనివారం నుంచి తక్కువ ధరకు బీపీటీ, సూపర్ ఫైన్, ఫైన్ వెరైటీ బియ్యం విక్రయాలను ప్రారంభిస్తోందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. కృష్ణాజిల్లాలో 8 రైతు బజార్లలో ఈ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హోల్సేల్ డీలర్ ఆర్గనైజేషన్ రైతు ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారని, రైస్ మిల్లర్ల చాంబర్ ఆఫ్ కామర్స్, హోల్ సేల్ డీలర్ ఆర్గనైజేషన్ సభ్యులకు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఒక వ్యక్తికి గరిష్టంగా ఒక కేజీ కందిపప్పు, 10 కేజీల ఫైన్ వెరైటీ బియ్యాన్ని అందిస్తారని ఆమె పేర్కొన్నారు. బియ్యం సాధారణ రకం వెలుపల మార్కెట్లో కిలో 38 రూపాయల ధర ఉంటే, రైతు బజార్లో అవేరకం బియ్యం కిలో 32 రూపాయలకు, అలాగే బయట మార్కెట్లో బిపిటి రకం బియ్యం కిలో 52 రూపాయలు ఉంటే రైతు బజార్లో అదే రకం బియ్యం కిలో 46 రూపాయలకు అమ్ముతారని, అదేవిధంగా స్వర్ణ మసూరి బియ్యం బయట మార్కెట్లో కిలో 55 రూపాయల ధర ఉంటే, అదే రకం బియ్యం రైతు బజారులో కిలో 48 రూపాయల ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. అదే మాదిరిగా కిలో కందిపప్పు బయట మార్కెట్లో 150 రూపాయలు ధర ఉంటే, రైతు బజార్లో మంచి నాణ్యత గల కందిపప్పు కిలో 135 రూపాయలకు వినియోగదారులకు అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తెలిపారు. అనంతరం ఆమె పలువురు వినియోగదారులకు బియ్యం కందిపప్పు తదితర సరుకుల ప్యాకెట్లను అందజేశారు.

జిల్లాలో వారానికి రెండుసార్లు

10 టన్నుల టమాట విక్రయాలు

అనంతరం జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మచిలీపట్నం రైతు బజార్ ను సందర్శించారు. కొన్ని దుకాణాల ముందు ఆగి వివిధ కూరగాయల ధరలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, ప్రతి శనివారం, మంగళవారం కృష్ణా జిల్లాలో తడవకు 10 టన్నుల టమాట సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కంకిపాడు నుంచి ప్రారంభమై గన్నవరం, ఉయ్యూరు, పామర్రు, గుడివాడ, కూచిపూడి, చల్లపల్లి, పెడన, మచిలీపట్నం రైతు బజార్, రాజుపేట లో ఉన్న మచిలీపట్నం రైతు బజార్ – 2 టమాటాను సరఫరా చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తెలిపారు. డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని మచిలీపట్నం రైతు బజార్ కు శనివారం, మంగళవారం రోజున 3 టన్నుల టమాట సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మచిలీపట్నం రైతు బజార్ 2 (రాజుపేట) 10 ట్రేలు పంపించినట్లు ఆమె చెప్పారు. ధరల నియంత్రణ కొరకు కమిటీని వేయడం జరిగిందని, ఈ కమిటీ విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఎవరైనా అధిక ధరలకు సరుకులను విక్రయిస్తున్నట్లు రుజువైతే తీవ్రమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారిణి పార్వతి, మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ లింగంపల్లి నిత్యానందం, మచిలీపట్నం తహసిల్దార్ శ్రీవిద్య, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ యాకూబ్ పౌర సరఫరాల సంస్థ అధికారులు, స్థానిక రైతు బజార్ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





రాజేష్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

మురాల రాజేష్ మృతి పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి-చల్లపల్లి : అలుపెరగని పోరాట యోధుడు మురాల రాజేష్ మరణం సిపిఎం పార్టీకి తీరం లోటని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు అన్నారు. స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో శనివారం రాజేష్ సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అవనిగడ్డ, గుడివాడ ప్రాంతాలలో భూ పోరాటం చేసి ప్రభుత్వ భూములలో పాగా వేసిన భూస్వాముల చెర నుండి 50 వేల ఎకరాలు భూమి పేద ప్రజలకు పంచిన పోరాట యోధుడు అని అన్నారు. పేద కుటుంబంలో పుట్టిన ఆయన భూస్వాముల గుండెల్లో దడ పుట్టించిన ఆదర్శ కమ్యూనిస్టు అని అన్నారు. ఈనెల 23వ తేదీన గుడివాడలో జరిగే ఆయన సంతాప సభకు తరలి రావాలని పిలుపు నిచ్చారు. తొలుతగా ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కామ్రేడ్ రాజేష్ కు సంతాపం తెలిపిన వాళ్ళు సిపిఎం పార్టీ నేతలు వెనిగళ్ళ వసంతరావు, కలపాల దావీదు, మేడేపల్లి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, పాము నాంచారయ్య, బల్లా వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

18న మినీ జాబ్‌మేళా

ప్రజాశక్తి – మచిలీపట్నం అర్బన్/ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపిఎస్ఎస్డిసి) ఆధ్వర్యంలో, ఉయ్యూరు బస్టాండ్ సమీపంలోని శ్రీలంక కాలని లో గల న్యాక్ ట్రెనింగ్ సెంటర్ నందు ఈనెల 18 వ తేదీ ఉదయం 10 గంటలకు మూడు ప్రముఖ కంపెనీలతో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సుధీర్ టింబర్స్ అండ్ సెరామిక్స్ లిమిటెడ్, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, వరుణ్ మోటార్స్ కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. జిల్లాలోని 18 నుండి 35 ఏళ్ళు, 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా (మెకానికల్), బిటెక్ మెకానికల్, డిగ్రీ ఆపై చదువులు పూర్తిచేసిన నిరుద్యోగ యువకులు అర్హులని చెప్పారు. ఇంటర్వ్యూలకు తమ బయోడేటా, సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ కార్డ్ కాపీలతో హాజరు కావాలని కోరారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ 10 వేలు నుండి రూ 25 వేలు వరకు వేతనం ఉంటుందన్నారు. అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా blt.ly/43617Ya లింకులో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7981368429 సంప్రదించాలని సూచించారు.



గండిని పూడ్చుతున్న దృశ్యం

సిపి కెనాల్ గండి పూడిక పనులు పూర్తి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సిపి కెనాల్ గండి పూడిక పనులు పూర్తి కా వస్తున్నట్లు చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు నాగు తెలిపారు. మండలంలోని చినగొన్నూరు గ్రామంలో సిబి కెనాల్ సీతాదేవి చానల్ వద్ద గండిపడిన విషయం విదితమే. సంబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే చర్యలు చేపట్టారు. ఇరిగేషన్ ఎఇ సిద్ధార్ధ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు మరియు సిబ్బంది గ్రామస్తులు. వెంటనే నలుగురు ఏ ఈ లు ఇద్దరు డి ఇ లు ఎస్ ఈ , ఎం ఆర్ ఓ ఇద్దరు వి ఆర్ ఓ లు అధికారులు పాల్గొన్నారు. ఇప్పటికి దాదాపుగా పూడిక పూర్తి కావచ్చినట్లు తెలిపారు. సుమారు 150 ఎకరాలు నీట మునిగి రైతులు నష్టపోయారు

టిడిపి బస్సు యాత్రకు స్పందన

ప్రజాశక్తి-ఘంటసాల : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రకు విశేష స్పందన లభించింది. అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని ఘంటసాల మండలం శ్రీకాకుళం నుంచి శనివారం బస్సు యాత్రను ప్రారంభించారు. శ్రీకాకుళం, కొడాలి, తాడేపల్లి, కొత్తపల్లి, ఘంటసాలపాలెం, ఘంటసాల, దేవరకోట మీదుగా బస్సు యాత్ర చల్లపల్లి వైపుకు వెళ్లింది. శ్రీకాకుళంలో వెలసి ఉన్న ఆంధ్ర మహావిష్ణువు స్వామివారికి పూజలు చేసిన టీడీపీ నేతలు బస్టాఫ్ ప్రాంగణంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ యాత్రను ప్రారంభించారు. శ్రీకాకుళంలోని ముదిరాజ్ ఫీల్డ్ లేబర్ కో–ఆపరేటివ్ సొసైటీ ఆధీనంలో ఉన్న భూముల్లో జరిపిన అక్రమ తవ్వకాలను, కృష్ణానదిలో నిరాటంకంగా ఇసుక తవ్వకాలను, పెద్ద పెద్ద గుట్టలుగా ఏర్పాటు చేసిన ప్రాంతాలను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ నేతల బందం పరిశీలించారు. చినకళ్లేపల్లి రోడ్డు వద్ద రైతులతో మాట్లాడిన టీడీపీ బందం వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తాడేపల్లి వద్ద ధ్వంసమైన ప్రధాన రహదారిని పరిశీలించి ప్రజలు పడుతున్న అవస్థలను అడిగి తెలుసుకున్నారు. ఘంటసాలలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న శయన బుద్ధ విహార్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఘంటసాలపాలెంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, ఘంటసాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ శ్రేణులు బైక్ ర్యాలీతో కదం తొక్కారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, రాష్ట్ర తెలుగుయువత ఆర్గనైజింగ్ సెక్రటరీ (చిన్నా), టీడీపీ నేతలు పరుచూరి సుభాష్ చంద్రబోస్, పరిశీ చలపతి, దిరిశం వెంకట్రావులు ఈ యాత్రను పర్యవేక్షించారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం : క్రౌన్ గాస్పెల్ మినిస్ట్రీస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గన్నవరం మండలం అల్లాపురంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఆదివారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్మెల్యే డా. వల్లభనేని వంశీమోహన్ ప్రారంభిస్తారని ట్రస్ట్ చైర్మన్ పాస్టర్ ఏ.రమేష్ పాల్ తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో అనుభవజ్ఞులై వైద్యులచే అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు దంత, కంటి పరీక్షలు కూడా చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. అల్లాపురం గ్రామ పంచాయతీ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వడ్లమన్నాడు మినీ అంగన్వాడి కేంద్ర నిర్మాణాన్ని గుడివాడ ఐసిడిఎస్ సిడిపిఒ ఎం. విజయ ఫ్లోరెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు నేడు కార్యక్రమంలో చేపడు తున్న ఈ భవనం నిర్మాణం సక్రమంగానే జరుగుతున్నట్లు తెలిపారు. గుడ్ల వల్లేరు మండలం అంగన్వాడి కేంద్రాలు గతంలో పామర్రు ప్రాజెక్ట్ పరిధిలోని నిర్వహణ జరిగేదని, ప్రస్తుతం గుడివాడ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలోకి కలిపినట్లు తెలిపారు. సూపర్వైజర్ వాణి పాల్గొన్నారు.

పటిష్టంగా లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి.గీతాబాయి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టంను పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి. గీతాబాయి తెలిపారు . శనివారం మచిలీపట్నంలోని సాయి శ్రీరామ హాస్పటల్, శ్రావణగిరి ఇమేజింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ స్కానింగ్ కొరకు అప్లై చేసిన కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను తప్పనిసరిగా పిసిపిఎన్డిటి చట్టం పరిధిలో నమోదు చేయాలని కోరారు. ఎవరైనా లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే ఐఎంఎ గుర్తింపును కూడా రద్దు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా జిల్లాలో తక్కువ లింగ నిష్పత్తి గల ప్రాంతాలను గుర్తించి క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ప్రజలలో అవగాహన కల్పిస్తామన్నారు. స్కానింగ్ కేంద్రాలకు సంబంధించిన అనుమతులన్నీ కచ్చితంగా ఉండాలన్నారు. స్కానింగ్ కేంద్రాల వారు తమ కేంద్రాలకు వచ్చిన గర్భవతులు యొక్క పూర్తి వివరాలను అనుమతిని తీసుకొని మాత్రమే స్కానింగ్ నిర్వహించా లన్నారు. ముఖ్యంగా ప్రజలు లేదా గర్భవతులు స్కానింగ్ కేంద్రాలకు వెళ్లి ఆడ , మగ అని తెలుసుకోరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకుడు బి. రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.



స్కానింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్ఓ గీతాబాయి

విద్యార్థినులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : చిన్ననాటి నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవి లక్ష్యాన్ని సాధించి పేరుప్రఖ్యాతులు గడించాలని ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నర్రా సుధారాణి, అన్నే రాణి అన్నారు. రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటోరియంలో శనివారం జరిగిన ఇన్నర్ వీల్ క్లబ్ సమావేశంలో అడుసుమిల్లి గోపాల కృష్ణయ్య, చెరకు రైతుల సిద్ధార్థ కళాశాలకు చెందిన ఇద్దరు మెరిట్ విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతిగా ఒక్కొక్కరికి రూ. 5వేలు చొప్పున నగదు సుధారాణి, అన్నేరాణి, దాసరి సుష్మ అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు వివరించారు. క్లబ్ సభ్యులు పలువురు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ఇవి జగనన్న ఇళ్ల స్థలాలే..!!

మునిగిపోయి కనిపించడంలేదు. కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లు బేస్‌మెంట్లు కూడా నీట మునిగిపోయాయి. దీంతో ఇళ్ల లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇల్లు కట్టుకోవాలని ఒత్తిడి చేస్తున్న అధికారులు...మౌలిక వసతుల కల్పనపై చూపడం లేదని వాపోతున్నారు.

ఇంటి ఖర్చు రూ. 5.50 లక్షలు

ఇల్లు నిర్మించుకోకపోతే పట్టాలు రద్దు చేస్తామంటూ అధికారులు చేస్తున్న ఒత్తిడితో ఈ లే అవుట్లోని మెరక ప్రాంతంలో స్థలం మంజూరైన కొందరు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. మరికొంత మంది తమ ఇళ్ల నిర్మాణాన్ని కాంట్రాక్టర్‌కు ఇచ్చేశారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 4.80 లక్షల వరకు లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటోంది. కంకర, బేస్‌మెంట్ మెరక చేయడం తదితరాలు అదనంగా లబ్ధిదారులే ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోంది. సగటున ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5.50 లక్షలు వ్యయం అవుతోందని చెబుతున్నారు. తమకు ఇంటి నిర్మాణం నిమిత్తం ప్రభుత్వం రూ.1.80 లక్షలు ఇస్తుంటే...మిగిలిన రూ .3.70 లక్షలు అప్పులు చేయాల్సి వస్తోందని లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.

డ్రైనేజీలో దిగిన కార్మికుడు దుర్మరణం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరిని ఖండించారు. కార్మికులు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నా నగరపాలక సంస్థ అధికారులు రాత్రి 7 గంటల వరకు పట్టించుకోలేదు. దీంతో కార్మికులు తమ ఆందోళనను ఉధృతం చేశారు. గతంలోనూ ఎన్నోసార్లు డ్రైనేజీలోకి దిగి కార్మికులు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయన్నారు. అయినా విఎంసి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికుల భద్రతకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆందోళనవ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కనీసం మరణించిన కార్మికుడి మృతదేహాన్ని చూసేందుకు కూడా రాలేదు. రాత్రి 8 గంటల సమయంలో లబ్బీపేట డివిజన్ విఎంసి ఎఇ నాగేశ్వరరావు, డిఇ పాత్రుడు, ఇఇ చంద్రశేఖర్ అక్కడికి వచ్చి నేతలతో చర్చించారు. చర్చలు విఫలం కావడంతో కార్మికుల ఆందోళన రాత్రి 10 గంటల వరకూ కొనసాగుతూనే ఉంది. కార్మికుల ఆందోళనకు మద్దతుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జ్యోతిబసు, నాయకులు టి.ప్రవీణ్, జ్యోతిబాసు తదితరులు పాల్గొన్నారు.

మాచవరం స్టేషన్లో మృతుని భార్య ఫిర్యాదు

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, తమ కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకోవాలని కోరుతూ మృతుడు మాణిక్యాలరావు భార్య యశోద మాచవరం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తన భర్తను అధికారులు మ్యాన్‌హోల్‌లో దింపి పనిచేయించారని, గ్యాస్ వెలువడి ఊపిరాడక తన భర్త మరణించాడని ఫిర్యాదులో పేర్కొంది.

కార్మికుల ప్రాణాలతో చెలగాటం

కార్మికుడు మాణిక్యాలరావు మరణంతో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. సిపిఎం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సిఐటియు నేతల మద్దతుతో కార్మికులు ఆందోళనకు దిగేవరకూ మాణిక్యాలరావు మృతదేహాన్ని చూసేందుకు విఎంసి అధికారులుగానీ, ప్రజాప్రతినిధులుగానీ రాకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యుజిడి) మ్యాన్‌హోల్స్ క్లీనింగ్, మరమ్మతులు పనులు, రోడ్లపై పారిశుధ్య పనులు చేస్తూ ఇటీవలకాలంలో పలువురు కార్మికులు దుర్మరణం చేయడం ఆందోళన కలిగిస్తోంది. గతంలో కార్మికులు కోగంటి రామయ్య, పెద వెంకటేశ్వరరావు అనే కార్మికులు హౌసింగ్ బోర్డు కాలనీలో మ్యాన్‌హోల్స్‌లో దిగి పని చేస్తున్న సమయంలో విషయవాయువుల వెలువడి ఊపిరాడక అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ఎం.ఏసు అనే కార్మికుడు రాజ్‌భవన్ ప్రాంతంలో ఉన్న మ్యాన్‌హోల్స్ పని చేస్తూనే మృత్యువాతపడ్డాడు. ఇదేవిధంగా జోసఫ్ అనేక కార్మికుడు మరణించాడు. విధుల్లో ఉండగా, బెంజిసర్కిల్ సెటర్‌లో రోడ్డు ప్రమాదం జరిగి ఇద్దరు కార్మికులు చనిపోయారు. గత ఏడాది ఓ మహిళా కార్మికురాలు, 2021 నవంబర్‌లో బి.రామలక్ష్మి అనే కార్మికురాలు ప్రమాదంలో చనిపోగా, గత మేలో ఎస్‌కె మస్తాన్‌బి బెంజిసర్కిల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయింది. ఇదే ఘటనలో మరో ముగ్గురి వికలాంగులయ్యారు. 2020లో కృష్ణలంక 20వ డివిజన్‌లో సువార్త అనే మహిళా కార్మికురాలు రోడ్డు ప్రమాదంలో చనిపోయింది. ఇలా అనేక ఘటనలో కార్మికులు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నా విఎంసి అధికారులకు పట్టడంలేదు.



జిజిహెచ్‌లో డయాలసిస్ కేంద్రాల నిర్వహణ భేష్

ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యాధునిక పరికరాల ద్వారా విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ పేర్కొన్నారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించి రోగులను పరామర్శించారు. ఈసందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ కార్పొరేట్ ఆస్పత్రుల కంటే ధీటుగా ఇక్కడ వివిధ రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండటం ప్రశంసనీయమన్నారు. ప్రభుత్వం వైద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయమన్నారు. కోవిడ్ విపత్తు సమయంలో రాష్ట్ర ప్రజలకు చిరస్మరణీయమైన సేవలు అందించి వేలాది మందికి ప్రాణం దానం చేసిన ఘనత జిజిహెచ్ సిబ్బందికి దక్కుతుందన్నారు. మరిన్ని వైద్య సేవలు అందించడానికి రాష్ట్రంలోని స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని కోరారు. తొలుత ఆస్పత్రి సూపరింటెండెంట్ డి.వెంకటేష్‌ను సురేష్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో పిఆర్వో కురుమూర్తి శశిధర్, గురుముచ్చు శశిధర్, డయాలసిస్ యూనిట్ టెక్నీషియన్ బి.అనిత, ఎం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రత్యేకం... స్వచ్ఛ పథం

బెంజిసర్కిల్ వద్ద పింక్ టాయిలెట్ నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం అధికారులతో కలిసి బెంజిసర్కిల్ జంక్షన్‌లో నిర్మాణం పూర్తయిన పింక్ టాయిలెట్స్ (స్త్రీలకు ప్రత్యేకమైన టాయిలెట్) క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగితెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా టాయిలెట్లలో ఏర్పాటు చేసిన తల్లులు తమ బిడ్డలకు పాలిచ్చేందుకు ప్రత్యేక గదిని, శానిటరీ న్యాప్కిన్స్ కోసం వెండింగ్ మిషన్‌ను, ప్రయాణాలు చేసే వారు ముఖం కడుక్కుని, ఫ్రెష్ అవ్వడానికి ప్రత్యేక సదుపాయాలు, బాత్ రూమ్‌లను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన పింక్ టాయిలెట్లను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు పాల్గొన్నారు.



ఓటర్ల జాబితాతో పోలింగ్ శాతం పెంచండి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : బూత్ స్థాయి అధికారులు నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేస్తే ఎటువంటి తప్పులు లేని పరిపూర్ణమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు ఆస్కారం ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్. డిల్లీరావు అన్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ -2024లో భాగంగా తూర్పు, సెంట్రల్, పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలనపై బూత్ స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం శనివారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, జాయింట్ కలెక్టర్ డా. పి. సంతప్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, హాజరై బిఎల్‌వోలకు పలు సూచనలు చేసారు.

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం : డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించే విధంగా సింగల్ డెస్క్ పోలసీ విధానంలో త్వరతగతిన అనుమతులు మంజూరు చేసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. నగరంలోని స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయ నుండి శనివారం డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రయోషన్ కమిటీ (డిఐఇపిసి) గూగుల్ కాన్ఫరెన్స్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుధాకర్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శీనివాస్‌రావు, ఎల్‌డియం కె. ప్రియాంక, డిఎఫ్‌వో శ్రీనివాస్‌రెడ్డి, ఫాస్సియా అసోసియేషన్ సభ్యులు మురళికృష్ణ పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

పౌరసరఫరాల జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - విజయవాడ : వినియోగదారుల హక్కులపై ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019 అమలు పై వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నగరంలోని పింగళి వెంకయ్య స్పందన సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా మేనేజర్ జి.వెంకటేశ్వరు మాట్లాడారు. చేసుకోవడం జరుగుతుందన్నారు. సరుకు వివరాలను, ధరలను డిసిప్లే బోర్డు ద్వారా ప్రదర్శించాలన్నారు. సమావేశంలో వినియగదారుల కమీషన్ అధ్యక్షులు ఎన్. చిరంజీవి, సభ్యులు ఎవి రమణ, కె. శశికల, విఎఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. తరుణ్ కాకాణీ, బెజవాడ బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, నరహరి శెట్టి శ్రీహరి, మట్టా జయకర్, సోముకృష్ణమోహన్, క్యాప్‌కో సెక్రటరీ హశ్రీచ్ ఎస్ రామకృష్ణ, సిహెచ్ దివాకర్‌బాబు ఇతర సభ్యులు ఉన్నారు.

కొత్త టెర్మినల్‌ను త్వరగా పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సాగలేదన్నారు. రద్దీకి అనుగుణంగా ఢిల్లీ, ముంబయి, విశాఖపట్నం, తిరుపతికి అదనంగా సర్వీసులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. భూములిచ్చిన రైతులకు త్వరగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. విమానాశ్రయం డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ముంబయి, వారణాసి, ఢిల్లీ ప్రాంతాలకు కొత్త సర్వీసులు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ప్రయాణికుల నుంచి ఉందని చెప్పారు. ప్రస్తుతం 18 సర్వీసులు నడుస్తున్నాయని, మొత్తం 22 సర్వీసులు ఒకేసారి వచ్చినా నిలుపుదల చేసే అవకాశం విమానాశ్రయంలో ఉందని అన్నారు. న్యూ టెర్మినల్ అందుబాటులోకి వస్తే మరిన్ని సర్వీసులు వస్తాయన్నారు. మనీ ట్రాన్సఫర్ (డాలర్లలోకి) సదుపాయం కూడా వచ్చే నెల నుంచి అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జాషువా, డీఎస్పీ జయసూర్య, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన : టిడిపి


మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దుష్ట పాలన అంతమైతేనే రాష్ట్రానికి భవిష్యత్తు అభివద్ధి ఉంటుందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిష్యత్తుపై భరోసా బస్సు యాత్ర కార్యక్రమం శనివారం అవనిగడ్డ కు విచ్చేసిన సందర్భంగా అవనిగడ్డలోని రాజీవ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రవీంద్ర పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన కొనసాగుతుం దన్నారు. అన్ని వ్యవస్థలను విధ్వంసం చేయడంతో పాటు ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదకరంగా ఆయన విధానాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా భవిష్యత్తును జగన్మోహన్ రెడ్డి కాళ్ళ ముందు తాకట్టు పెట్టారన్నారు. మంత్రులకి ఎమ్మెల్యే లకు ఎంపీ కి మధ్య సైక్యత లేదని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలో 16కి 16 నియోజకవర్గాలు గెలుచుకుంటేనే భవిష్యత్తుకు భరోసా ఉంటుందని సూచించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతున్నదని, విపరీతమైన పన్నుల భారాన్ని ప్రజలు మోయవలసి వస్తుందన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సహజ వనరుల దోపిడీ తీవ్రంగా జరుగుతుందన్నారు. శ్రీకాకుళంలో ఇసుక దోపిడీ చెప్పనలివి కాకుండా ఉందని, ఆ ప్రాంతాన్ని సందర్శిస్తే ఇసుక కొండలు దర్శనమిస్తున్నాయని దీని ద్వారా ఎన్ని వందల కోట్లు దోచుకుంటున్నారు అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రకతి వనరులను కాపాడవలసిన స్థానిక ప్రతినిధి ఎమ్మెల్యే ఆయన కనుసనల్లోనే ఈ దోపిడీ జరగటం విచారకరమన్నారు. మరోవైపు అతి ఖరీదైన నిషేధింపబడిన సముద్రపు నల్ల ఇసుకను కూడా కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్, జగ్గయ్యపేట బాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, పామర్రు టిడిపి ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ జగన్నాధ రావు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరవు పాల్గొన్నారు.


తిరుపతిరావు మృతదేహం నివాళుల్పస్తున్న ఆర్‌సిపి రెడ్డి

తిరుపతిరావు మృతికి సంతాపం

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజాశక్తి గుడివాడ డివిజన్ ఇంచార్జిగా పనిచేస్తున్న తమలం జ్ఞానప్రకాష్ తండ్రి తమలం తిరుపతిరావు (థామస్)(87) శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన స్వగ్రామం అయిన మండవల్లి మండలం ఉనికిలి గ్రామంలో విఆర్ఎగా పనిచేశారు. 2వ కుమారుడు టిజి ప్రకాష్ ప్రస్తుతం ప్రజాశక్తి దినపత్రికలో గుడివాడ డివిజన్ ఇంచార్జిగా పనిచేస్తున్నారు. ఆదివారం ఉదయం అంతిమయాత్ర జరుగుతుందని బంధువులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌సిపి రెడ్డి, గుడివాడ, గుడ్లవల్లేరు, పెదపారుపూడి విలేకరులు మతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అమ్మ ఫుడ్ ఫౌండేషన్‌కు సామాగ్రి అందజేత

ప్రజాశక్తి-పెడన : పెడన పట్టణ కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి), అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు అధ్యక్షులు, గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా స్థానిక అమ్మ ఫుడ్ ఫౌండేషన్ నిర్వాహకులైన యర్ర మల్లికార్జునరావు, చౌడేశ్వరి దంపతులకు 25 వేల రూపాయలు విలువచేసే ఐరన్ దర్వాజా గ్రిల్, ఐరన్ కిటికీ గ్రిల్, ప్లాస్టిక్ కుర్చీలు, వంట పాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మఫుడ్ ఫౌండేషన్ నిర్వాహకులైన యర్ర మల్లికార్జునరావు, చౌడేశ్వరి దంపతులు మాట్లాడుతూ మా అమ్మ ఫుడ్ ఫౌండేషన్ప్రారంభం నుండి నిర్వహణకు డా. కొల్లూరి చిన్నా అందిస్తున్న సహాయ సహకారములు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజా, పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కేటీ మురళీకష్ణ పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి - గుడివాడ : వెనిగండ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఫార్మా రంగంలో అవకాశాలు తక్కువగా ఉన్నాయన్న విషయాన్ని కొంతమంది నిరుద్యోగ యువత వెనిగండ్ల రాము దష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి ఆయన ఫార్మా కంపెనీలతో చర్చించి గుడివాడలో జాబ్ మేళా నిర్వహించాలని కోరారు. సెలబ్రిటీ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఫార్మా విద్యార్థుల కోసం శనివారం జాబ్ మేళ నిర్వహించింది. ఈ సందర్భంగా ఫార్మా విద్యను అభ్యసించి సరైన అవకాశాలు రాక నిరుద్యోగులుగా మిగిలిపోయిన అనేక మంది ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకున్నారు. సెలబ్రిటీ లైఫ్ సైన్స్ ప్రతినిధులు జాబ్ మేళాకు హాజరైన వారి నుంచి తమకు కంపెనీకి కావలసిన వారిని ఎంపిక చేసుకున్నారు. ఇంటర్వ్యూలో ఎంపికైన వారికి అపాయింట్మెంట్ ఆర్డర్లను కంపెనీ ప్రతినిధులు అందజేశారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి**



: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల శనివారం జాబ్ మేళ నిర్వహించారు. అంజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించారు. కళాశాల ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించారు. కళాశాల కాంపస్ లో జరిగిన జాబ్ మేళాకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ హిమాంజలి దేవి, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకురాలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో మంత్రి విఫలం : జనసేన

ప్రజాశక్తి పెడన : రాష్ట్ర మంత్రి జోగి రమేష్.. జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్‌పై చూపించే శ్రద్ధ నియోజకవర్గ సమస్యలపై చూపిస్తే బాగుంటుందని నియోజకవర్గ జనసేన నాయకులు ఎడ్లపల్లి రామ్ సుధీర్ అన్నారు. ది పెడన ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెడన పట్టణంలో వేసవికాలంలో ఒక్క చలివేంద్రం కూడా ఏర్పాటు చేయలేని నీవు సరైన తాగునీరు అందించలేక పూర్తిగా విఫలమయ్యామని అన్నారు. వాలంటీర్ల గురించి తమ అధినేత వారి బాగు గురించే మాట్లాడారే కానీ ఎక్కడా కించపరచలేదని పేర్కొన్నారు. కేవలం 5000 రూపాయల జీతానికి వెట్టి చాకిరి చేయించుకుంటుంది నిజమా కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కూనపరెడ్డి రంగయ్య, పోలగానే లక్ష్మీనారాయణ, పుల్లేటి దుర్గారావు ఉన్నారు.

వాలంటీర్లు, వైసిపి నాయకుల నిరసన

ఇటీవల వారాహి విజయ యాత్రలో వాలంటీలను కించపరిచేలా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడాడని వెంటనే తమకు నియోజవర్గ జనసేన నాయకులు క్షమాపణ చెప్పాలని కోరుతూ నియోజకవర్గ జనసేన నాయకులు ఎడ్లపల్లి రామ్ సుధీర్ ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశం వద్ద వాలంటీర్లు వైసిపి నాయకులు నిరసన తెలియజేశారు. దీంతో ఇటు జనసేన కార్యకర్తలకు వైసీపీ నాయకులకు మధ్య వాగ్వాదాం చోటుచేసుకుంది. ,సమాచారం అందుకున్న బందరు రూరల్ సీఐ వీరయ్య గౌడ్, పెడన ఎస్సై తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గాల వారికి సర్ది చెప్పి వాలంటీర్లను వైసిపి నాయకులను అక్కడ నుండి పంపించేశారు. పట్టణ వైసీపీ కన్వీనర్ బండారు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.


జనసేన నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం వద్ద ఆందోళన చేస్తున్న వాలంటీర్లు, వైసిపి నాయకులు

ఉపాధి పనిదినాలు పెంచాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఉపాధి కూలీ పెంచాలని, ప్రతిఒక్కరికీ 100 రోజులు పని కల్పించాలి వ్యవవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వంకాయలపాటి రాణి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండలంలోని కౌతవరం పెద్ద హరిజనవాడలో శనివారం సాయంత్రం ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ కమిటీ ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా దాసి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా దండబట్టిన సుమతి, సభ్యులు గా బేతాల ప్రశాంతి, జనమాల రాజేష్, గుండ్లమాల హనుమంతరావు, చుక్కా శ్రీవాణి, మదిరి సునీత,మెరుగు వెంకటేశ్వరమ్మ,పెయ్యల రాఘవమ్మ,కొర్నే రమణ ను ఎన్నుకొన్నారు. ఈ సంవత్సరం 3 వారాల పెండింగ్ బకాయిలు ఇవ్వాలని, గత సంవత్సరం బకాయిలు ఇవ్వాలని, కూలీ రోజుకి రూ.600 ఇవ్వాలని, 10 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ఆన్ లైన్ మస్తరు తీసివేయ్యాలని తదితర డిమాండ్‌లు ఆమోదించారు. ఈ సమావేశంలో మండల నాయకులు బి.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



పావన్మయి ప్రతి విద్యార్థికీ ఆదర్శం

ప్రజాశక్తి-గన్నవరం : ఏపీ పీజీ సెట్ లో ఫిజిక్స్ విభాగంలో ఏడవ ర్యాంకు సాధించి రాష్ట్రస్థాయిలో మెరిసిన వి.కే. ఆర్ కళాశాల విద్యార్థిని చందు పావన్మయి ప్రతి విద్యార్థికి ఆదర్శమని ప్రముఖ వ్యాపారి గోపిశెట్టి వీరాస్వామి అన్నారు. వి.కే.ఆర్ కళాశాలలో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో శనివారం పావన్మయి అభినందన కార్యక్రమం జరిగింది. వీరాస్వామి పాల్గొని పావన్మయికి ప్రోత్సాహకంగా పదివేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నిబిడీకతమైన సజనాత్మకత శక్తిని వెలికితీయటం ద్వారా వారిలో ఆల్రౌండ్ డెవలప్మెంట్ సాధించేలా నిరంతరం కషిచేస్తున్న విద్యాసంస్థల్లో గన్నవరం ' వేములపల్లి కోదండ రామయ్య కళాశాల ఒకటని చెప్పొచ్చు అన్నారు. గన్నవరం ప్రాంతంలో ఎన్ని ప్రైవేటు కళాశాలలో వచ్చినా వాటికి దీటుగా విద్యార్థుల్లో దాగివున్న సజన ను బయటకు తీసి ఉత్తమ ర్యాంకులు సాధించేలా కషి చేస్తున్న వీకేఆర్ కళాశాల అధ్యాపకులను అభినందించారు. పేద కుటుంబంలో పుట్టిన పావన్మయి ఉన్నత చదువులకు తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ... మారుతున్న సమాజంలో అధునాతన డిజిటల్ టెక్నాలజీని సైతం అందిపుచ్చుకునేలా ఇక్కడి విద్యార్థులకు బోధన జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నవీన్ కుమార్, తేజా కుమారి, లలితా బాయి, స్వాతి, ప్రమీల, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత భోజనం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ-కోడూరురోడ్‌లోని పెట్రోల్ బంకు సమీపంలో ఆంధ్రుల అన్నపూర్ణగా పేరు గడించిన డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం పనిచేస్తున్న గరికపాటి రామ్ వివేక్ వారి మిత్రబందం ఉచిత భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కష్ణాజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మతి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన మండలాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ప్రతి శనివారం భోజన సదుపాయాన్ని కల్పించనున్నట్లు ఈ కార్యక్రమ నిర్వాహకులు గరికపాటి రామ్ తెలిపారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ లీగల్సేల్ కార్యదర్శి బాస్ నాంచారయ్య నాయుడు, పార్టీ కార్యదర్శులు గాజుల శంకర్రావు, కొండవీటి సునీత, సంయుక్త కార్యదర్శి ఉస్మాన్ షరీఫ్, అవనిగడ్డ, కోడూరు, మోపిదేవి, చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుడివా క శేషుబాబు పాల్గొన్నారు.

లంకపల్లి డ్రైన్ పరిశీలన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి లంకపల్లి డ్రైన్, 216 హైవే వంతెన పనులు చేసిన తరువాత పనులకు ఉపయోగించిన రాళ్లను ఆ డ్రైన్ లో నిర్లక్ష్యంగా వదిలేయడం వలన సీతారాంపురం, ఎస్. న్ .గొల్లపాలెం, మల్లెవోలు కష్ణారావు పేట , గుండు పాలెం, పరిసర ప్రాంతాల్లో సుమారు 10వేల ఎకరాలు నీటమునిగి, నాట్లు కోసం వేసుకున్న నారుమళ్లు నీటి మునిగి కుళ్లిపోయాయని రైతులు వాపోతున్నారు. సమస్యను తెలుసుకున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం ఆ డ్రైనేన్ పరిశీలించి సమస్యని అధికారులు దష్టికి తీసుకుని వెళ్లి తక్షణమే ఆ రాళ్ళను తొలగించాలని కోరారు. అధికారులు స్పందించని పక్షాన సొంత డబ్బులతో ఆయన రాళ్ళను తొలగించే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్, రైతు సంఘం అధ్యక్షుడు గొపు సత్యనారాయణ, జిల్లా హాస్పిటల్ మాజీ చైర్మన్ తలారి సోమశేఖర్, మదిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.

యువత వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా యువత మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల సీనియర్ అధ్యాపకులు రావి సురేష్ బాబు పేర్కొన్నారు. మండలంలోని దావాజిగూడెంలో ఉన్న ఎన్టీటీఎఫ్ కళాశాలలో శనివారం యువత నైపుణ్యాభివద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ... ప్రపంచంలో యువత రాణించాలంటే చదువుతో పాటు నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవశ్యకత నెలకొందన్నారు. ఈ దిశగా యువతకు వత్తి విద్య కోర్సుల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగాలు కల్పిస్తున్న ఎన్టీటీఎఫ్ అధ్యాపక బృందాన్ని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ మహీధర్, మేనేజర్లు పద్మజ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కదంతొక్కిన అంగన్వాడీలు

అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి, న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించకుంటే 36 గంటల ఉద్యమ స్థానంలో 36 రోజుల పాటు నిరవధిక ఆందోళనకు దిగాల్సి వస్తోందని రెండు రోజుల పాటు ధర్నా చౌక్‌లో జరిగిన మహా ధర్నా పిలుపు నిచ్చింది. అంగన్‌వాడీలు భవిష్యత్‌లో నిర్వహించే ఉద్యమాలు, జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తోందని ధర్నాలో అంగన్‌వాడీలు హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఈ నెల 10, 11 తేదీల్లో స్థానిక ధర్నా చౌక్‌లో 36 గంటల పాటు నిర్వహించిన మహా ధర్నాలో వేలాది మంది అంగన్‌వాడీలు పాల్గొని కదం తొక్కారు. ధర్నా చౌక్ అంగన్‌వాడీలతో కిటకిటలాడింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు చేసిన నినాదాలు దద్దరిల్లాయి. పెరిగిన ధరల నేపథ్యంలో సిఎం ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రం కంటే అదనంగా రూ.15 వేలు వేతనం ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని, గర్భవతులు, బాలింతలు, పసిపిల్లలకు ఇచ్చే మెనూలో నాణ్యమైన సరుకులను సరఫరా చేయాలని, పెండింగ్ బకాయలు వెంటనే మంజూరు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని తదితర డిమాండ్స్ కోరుతూ చేసిన ఆందోళనతో అంగన్‌వాడీ వర్కర్లలో "జోష్" పెంచింది. ధర్నా స్ఫూర్తితో ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకుంటే రానున్న కాలంలో ఎంతటి ఉద్యమానికైనా వెనుకాడేది లేదని శపథం చేశారు. విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్

వీక్షణం

జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి ఊహించిన దాని కన్నా అదనంగా వేలాది మంది అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్లు మొదటి రోజు హాజరవ్వడమే గాక, రెండవ రోజు ఉదయం 8.30 గంటలకల్లా ధర్నా చౌక్ మొత్తం అంగన్‌వాడీ మహిళలతో నిండిపోవడం, అంతేగాక ధర్నా మొదటి రోజు సాయంత్రం వంటా- వార్పు కార్యక్రమం అక్కడే నిర్వహించి, భోజనాలు చేయడం, రాత్రికి కూడా పెద్ద సంఖ్యలోనే ఆందోళన వేదికపై అంగన్‌వాడీ మహిళలు నిద్రించడం, రెండవ రోజు ఆందోళన ముగించేంత వరకు కూడా హాజరయిన వారిలో ఏ ఒక్కరూ వెళ్లకపోవడం అంగన్‌వాడీల పోరాట పటిమకు నిదర్శనమని ఇక్కడ శాంతి భద్రతలు పర్యవేక్షించడానికి విచ్చేసిన పలువురు పోలీసు సిబ్బందితో పాటు ఆయా ప్రజాసంఘాల నేతలు వ్యక్తం చేయడం గమనార్హం. అంగన్‌వాడీల న్యాయమైన ఆందోళనకు మద్దతు నివ్వాలని ఆయా యూనియన్ల నేతలకు అంగన్‌వాడీ యూనియన్ నేతలు ఇచ్చిన ఒకే ఒక మెసేజ్‌కు స్పందించి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావుతో పాటు ఆయా సంఘాల నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సిఐటియు, కెవిపిఎస్, ఐద్వా, పిఎన్‌ఎం, ఎన్‌జిఒలు, బిఎస్‌ఎన్‌ఎల్, బెఫి, పెన్షనర్స్, ఎల్‌ఐసి, షాపుఎంప్లాయీస్, హోటల్ అండ్ బేకరి, ఆటో వర్కర్స్ తదితర సంఘాల నేతలు పెద్ద ఎత్తున విచ్చేసి, సంపూర్ణ సంఘీభావాన్ని అందించారు. ధర్నా జరిగిన సమయంలో మధ్య-మధ్యలో అంగన్‌వాడీ వర్కర్ల కుటుంబాలకు సంబంధించిన పిల్లలు, పిఎన్‌ఎం కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, వారిలో ఉల్లాసాన్ని కలగజేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారసాల సుబ్బరావమ్మ, శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్రమాల్యాద్రి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు తదితర నేతల ప్రసంగాలు అంగన్‌వాడీ వర్కర్లలో ఆలోచింప చేశాయి. ఈ నెల 12న జరిగిన రాష్ట్ర మంత్రివర్గం సమావేశంలో అంగన్‌వాడీల సమస్యలపై చర్చించి, ఏదో ఒక నిర్ణయం ప్రభుత్వం సానుకూలంగా తీసుకుంటుందని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు ఎంతో ఆశించారు. కానీ వారి ఆలోచనకు భిన్నంగా "అంగన్‌వాడీలకు ఈ ప్రభుత్వం చాలా చేసిందనే ధోరణి"తో క్యాబినెట్ మీటింగ్‌లో ప్రభుత్వం నుంచి వ్యక్తం అయిన తీరు పట్ల అంగన్‌వాడీలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు, రానున్న కాలంలో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి టి గజలక్ష్మి, ఎన్‌సిహెచ్ సుప్రజ హెచ్చరిస్తున్నారు.

- వి.హెచ్.రాజు

కృష్ణాజిల్లా స్థాయి చెస్ విజేతలు



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కానూరులోని సుభాష్ చంద్రబోస్ సైనిక్ అకాడమిలో జరిగిన కృష్ణాజిల్లా బ్లిడ్జ, ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో విజేతలు గా సందీప్, రుషిల్ సాయి నిలిచారు. కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్, సుభాష్ చంద్రబోస్ సైనిక్ అకాడమి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ర్యాపిడ్‌చెస్ పోటీలు :శనివారం జరిగాయి. ర్యాపిడ్‌లో మొత్తం 18 మంది పాల్గొనగా 5 రౌండు జరిగినట్లు అకాడమి డైరెక్టర్ బి.వెంకట్ తెలిపారు. బ్లిడ్జ్ రౌండ్‌లో 12 మంది పాల్గొనగా నాలుగు రౌండ్లుగా పోటీలు జరిగాయని తెలిపారు. ర్యాపిడ్ నుండి ఇద్దరు, బ్లిడ్జ్ నుండి ఇద్దరిని ఎంపికచేసినట్లు తెలిపారు. ఎంపికైన వారు జులై 22, 23 తేదీలలో భీమవరంలో జరిగే రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా విజేతల వివరాలను ప్రకటించినట్లు తెలిపారు. బ్లిడ్జ్‌లో కొరిని సందీప్ నాలుగు పాయింట్లు, బి.రుషిల్ సాయి మూడు పాయింట్లు సాధించి మొదటి రెండు స్థానాలు సాధించారు. అలాగే ర్యాపిడ్ రౌండ్‌లో బి.రుషిల్ సాయి ఐదు పాయింట్లు, కె.సందీప్ నాలుగు పాయింట్లు సాధించి మొదటి రెండు స్థానాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ ట్రెజరర్ యస్.ఎ.గఫర్, టోర్నమెంట్ చీఫ్ ఆర్బిటర్ హిమామ్ హుస్సేన్ పాల్గొని విజేతలకు బహుమతులను అందచేశారు.

ఎన్టీఆర్ జిల్లా చదరంగం విజేతలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : జూనియర్ చేస్ అకాడమీ, ది విజయవాడ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక అమ్మన ఎస్టేట్స్, విజయవాడ నందు జిల్లా టీం చదరంగం పోటీలు శనివారము ఘనంగా ప్రారంభ మయ్యాయి... ఈ పోటీలకు ఎన్టీఆర్ జిల్లా మారుమూల ప్రాంతాల నుంచి అన్ని వయస్సుల అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలకు ఐదు రౌండ్లు నిర్వహించగా క్రీడాకారులు నువ్వా నేనా అనే విధంగా ఈ పోటీలు రసవత్తరంగా సాగాయి. బహుమతుల ప్రధానోత్సవం లో ముఖ్యఅతిథిగా ప్రముఖ సైకాలజీ వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల విశాల్ పాల్గొని చదరంగం ఒక ఆట కాదని ఒక యుద్ధమని పేర్కొన్నారు. చదువుతోపాటు పిల్లలను చదరంగంలో కూడా ప్రోత్సహించాలని తల్లితండ్రులను ఉద్దేశించారు.

విజేతలు : బాలుర విభాగం కొల్లాభవన్ 5/5 పాయింట్లతో ప్రథమ, వి శ్రీనివాసులు 4.5/5 పాయింట్లతో ద్వితీయ, పి హరి సాయిరాం, అనగానే శశాంక్ 3/5 పాయింట్లతో సమానంగా నిలువగా, బుచ్చి ప్రోగ్రెస్ ఆధారంగా మూడు, నాలుగు స్థానాలలో నిలిచారు.

బాలికల విభాగం : జె నందిక 4/5 పాయింట్ లతో ప్రథమ, భావనియ పంచుమర్తి, వై నిశ్చల, కొల్లా చార్వి శ్రీ 3/5 పాయింట్లతో సమానంగా నిలువగా...టై బ్రేక్ స్కోర్ ఆధారంగా ద్వితీయ తతీయ నాలుగవ స్థానంలో నిలిచారని వీళ్ళందరూ ఈ నెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు విజయనగరం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి టీం ఫీడ్ రేటింగ్ చదరంగ పోటీలకు ఎన్టీఆర్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని... జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ బాషా, మందుల రాజీవ్ పేర్కొన్నారు.

తిరువూరు - బందరు సర్వీసును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - తిరువూరు : గత కొన్ని సంవత్సరాలుగా తిరువూరు ఆర్టీసి డిపో నుండి బందరు తిరుగుతున్న సర్వీస్ బస్సును రద్దు చేయటం పట్ల పట్టణ ప్రజలు అసంతప్తిగా ఉన్నారు. కాలేజీలు చదువుకునే విద్యార్థులు, వ్యాపారం రీత్యా ప్రయాణం చేసేవారు, కోర్టుపని మీద వెళ్లే వారు బందరు సర్వీసు తీసేయటం వలన ఇబ్బందులకు గురవుతూ సకాలంలో తమ గమ్యానికి చేరుకోలేకపోతున్నారు. తిరు వూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మళ్ళీ ఈ సర్వీసును పునః ప్రారంభించాలని, గతంలో తొలగించినటువంటి జమలాపురం సర్వీసు లు కూడా మళ్లీ ప్రారంభించాలని భారత కమ్యూనిస్టు పార్టీ తిరువూరు పట్టణ కార్య దర్శి మాలపాటి ఉదయ్, డిమాండ్ చేశారు. శనివారం ఆపార్టీ నాయకులతో కలిసి అయన మేనేజర్ కు విజ్ఞప్తి చేశారు.

పరిశోధనలపై సైన్స్ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జిల్లా సైన్స్ అధికారులకు ఎటిఎల్ ల్యాబ్స్, పరిశోధనపైన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పూణేలో ఈనెల 10 తారీకు నుండి 13వ తారీకు వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర రాష్ట్రంలోని ఎస్సిఆర్టి, సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి యూనిసేఫ్ సహాయంతో విజ్ఞానాశ్రయం వారు పూణేలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా నుండి జిల్లా ఎం.హుస్సేన్, ఎన్‌టిఆర్ జిల్లా డిఎస్‌ఒ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన ఆశ్రమం వారు నిర్వహిస్తున్న అనేక ప్రయోగాలు పరిశోధనలు నేర్చుకోవడం ముఖ్యంగా 3డిల్యాబ్స్, పనితీరు, ఎలక్ట్రానిక్స్ రోబోటిక్ టెక్నాలజీ సెన్సార్ల పనితీరును స్వయంగా జిల్లా సైన్స్ అధికారులు పరిశీలించారు. లెండిపే ల్యాండ్ ఇండియా అనే ల్యాబ్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమం అంతా సర్వ శిక్ష అభియాన్ వారు నిర్వహించగా దీనికి యూనిసెఫ్ సహాయంతో విజ్ఞాన్ ఆశ్రమం వారు మరి



న్ని పరిశోధనలు అందించబోతున్నట్టుగా తెలియజేశారు.

మేయర్ చేతుల మీదుగా ఇళ్ల కేటాయింపు


ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక 20వ డివిజన్ 153 మంది నిర్వాసితులకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి చేతుల మీదుగా లాటరీ పద్ధతిలో ఇళ్ల కేటాయింపు జరిగింది. కృష్ణలంక 21వ డివిజన్‌లోని వాసవీ కళ్యాణమండపంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణా నది రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం-బిఎస్‌యుపి పథకం నిర్మించిన గృహాలను కేటాయించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...కృష్ణలంక 20వ డివిజన్ నిర్వాసితులకు రూ.60 కోట్ల విలువ చేసే 153 మందికి గృహాలను కేటాయించామన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలపక్షాన ఉందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకటసత్యనారాయణ, కార్పొరేటర్లు అడపాశేషగిరి, పుప్పాల కుమారి, అదనపు కమిషనర్(జనరల్) యం.శ్యామల, జాయింట్ డైరెక్టర్ (అమత్) డా.కె.బి.ఎన్.ఎస్ లతా, ప్రాజెక్ట్ ఆఫీసర్ యు.సి.డి శకుంతల, డిప్యూటీ సిటి ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, తూర్పు నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ డా.ఏ.రవిచంద్, సర్కిల్ 3 జోనల్ కమీషనర్ కష్ణా ఇతర అధికారులు పాల్గొన్నారు.



'బంగారం దొంగను పట్టుకుంటాం'

ప్రజాశక్తి -నందిగామ : వృద్ధ మహిళ మెడలో బంగారం చోరీ చేసిన దొంగను అతి త్వరలో పట్టుకుంటామని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనీష్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నందిగామ అనాసాగరం గ్రామము లో ఉన్న చిల్లర కొట్టు లో ఒక ఆడ మనిషి ఉండగా ఆమె కొట్టు వద్దకు సుమారు 30సంత్సరాలు వయస్సు కలిగిన మగ వ్యక్తి వచ్చి మీకు మీ బంగారం నంతాడుకు పూజ చేస్తాను అని అడిగాడు. మెడలో ఉన్న నానుతాడు తీయించి కుంకుమ తో పూజా చేసి ఆవిడను ఇంట్లోకి వెళ్లి కాళ్ళు కడుక్కొని రమ్మనగా కడుక్కొని వచ్చేసరికి సదరు మగ వ్యక్తి నానుతాడుతో పారిపోయినట్లు ఇచ్చిన రిపోర్ట్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్సై 2 పండుదొర కేసు నమోదు చేసి సిసి కెమెరాల సహాయంతో అనుమానితుని ఫొటోస్ తీసి వాటి సాయంతో కేసును పరిష్కరించే విధంగా ప్రయత్ని స్తున్నారని, సదరు అనుమానితుని వ్యక్తి ఫొటోస్ క్రింది విధంగా ఉన్నవి ఎవరికైనా కనిపిస్తే వెంటనే నందిగామ సీఐ హనీష్ నెంబర్ 8332983808 ఎస్సై పండు దొర నెంబర్ 9440796457 వారికీ తెలియపరచగలరని తెలిపారు.

న్యాయవాదిపై దాడి అమానుషం



ప్రజాశక్తి - విజయవాడ : అవనిగడ్డలో సీనియర్ న్యాయ వాది, యూనియన్ కష్ణాజిల్లా ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్న గొరిపర్తి శ్రీనివాసరావుపై చేసిన దాడిని కష్ణాజిల్లా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సంపర శ్రీనివాస్ ఖండించారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన మాట్లాడుతూ గొరిపర్తి శ్రీనివాసరావు న్యాయవాద వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నారని అన్నారు. అనిల్ అనే వ్యక్తి భార్య తరుపున శ్రీనివాస్ వాదిస్తున్నందుకు అనిల్ దాడిచేసినట్లు తెలిపారు. నడిరోడ్డుపై దాడిచేయటంతో శ్రీనివాస్ తలకు తీవ్ర గాయమైందని ఇది దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వృత్తి మీద దాడి అని ఆయన పేర్కొన్నారు. అనిల్ కుమార్‌పై చట్టపరమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రోజుల్లో దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు జరగడం దానిపై న్యాయవాద రక్షణ చట్టం ప్రభుత్వాన్ని తీసుకురావాలని న్యాయవాదులందరూ డిమాండ్ చేస్తున్నారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా పోలీసులు న్యాయ వాదులకు తగు రక్షణ కల్పించాలని, ఇదే న్యాయవాద రక్షణ చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.